



రేపటి నుంచి మూడు రోజులు
చైనాలో డొనాల్డ్ ట్రంప్ పర్యటన


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

పోలవరం ఎత్తు పెంచొద్దు
పీపీఏకు తెలంగాణ సర్కార్ లేఖ


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 76 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 13-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఇవాళ 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా'ను కలవడం సంతోషంగా ఉంది



- గౌహతిలో కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు, లోకేష్ భేటీ
- అసోం సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన నేతలు
- గడ్కరీని 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా'గా అభివర్ణించిన లోకేష్
- ఏపీలో జరుగుతున్న పనులను గడ్కరీ ప్రశంసించారని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గౌహతిలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అసోం ముఖ్యమంత్రిగా హిమంత - మిగతా 2 లో

# ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుపై రాయపాటి శైలజ హర్షం
- ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం-2019 అమల్లో భాగంగా సంక్షేమ బోర్డు కీలక పాత్ర పోషించనుంది
- ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..
- ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులను నియమిస్తూ చంద్రబాబు సర్కార్

2లో



ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులను నియమిస్తూ చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ



- ★22 కంపార్టుమెంట్లలో వేచి ఉన్న భక్తులు
- ★సర్వదర్శనం కోసం వచ్చిన వారికి 8 గంటల్లో కలుగుతున్న దర్శనం
- ★రూ. 300 టికెట్లు ఉన్న వారికి 4 గంటల్లో దర్శనం

కొన్ని రోజులుగా భక్తులతో కిటకిటలాడిన తిరుమలలో ఈరోజు రద్దీ తగ్గింది. ప్రస్తుతం 22 కంపార్టుమెంట్లలో భక్తులు ఉన్నారు. సర్వదర్శనం కోసం వచ్చిన భక్తులకు 8 గంటల్లో స్వామివారి దర్శనం కలుగుతోంది. రూ. 300 ప్రత్యేక దర్శనం టికెట్లు ఉన్నవారికి 3 నుంచి 4 గంటల్లో దర్శనం అవుతోంది. రద్దీ తగ్గడం వల్ల వసతి సౌకర్యాల విషయంలో కూడా సామాన్య భక్తులకు ఊరట లభిస్తోంది. ముఖ్యంగా శ్రీపద్మావతి విచారణ కేంద్రం, ఎంబీసీ వంటి ప్రాంతాల్లోని గదులకు డిమాండ్ తగ్గింది. గతంలో ఈ గదులు కేవలం సిఫారసు లేఖలు ఉన్న వీఐపీలకు మాత్రమే దక్కేవి. అయితే, సిఫారసు దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేయడం, రద్దీ తగ్గడంతో, ఖాళీగా ఉన్న ఈ గదులను దర్శన టికెట్లు ఉన్న సాధారణ భక్తులకు కేటాయించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. - మిగతా 2 లో

## ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపణ



- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని సీఎస్ గా నియమించడంపై రాహుల్ గాంధీ ఫైర్
- మనోజ్ అగర్వాల్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సువేందు ప్రభుత్వం
- దీన్ని 'బీజేపీ-ఈసీ చోర్ బజార్'గా అభివర్ణించిన రాహుల్

పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం తీసుకున్ననిర్ణయం ఇప్పుడు జాతీయ - మిగతా 2 లో

## దేశం కోసం ఇంధనం పొదుపు చేయండి

ప్రధాని మోదీ ఈ పిలుపు ఎందుకు ఇచ్చారంటే..!




- అంతర్జాతీయ పరిణామాలతో పెరుగుతున్న ముడి చమురు ధరలే కారణం
- ప్రజా రవాణా, కార్‌పూలింగ్‌ను ఎక్కువగా వాడాలని సూచన
- భారత్ తన అవసరాల్లో 88% ముడి చమురును దిగుమతి చేసుకుంటోందని వెల్లడి
- ప్రతి పౌరుడు దేశం కోసం ముందడుగు వేయాలని విజ్ఞప్తి

ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఓ అసాధారణమైన, ప్రత్యక్ష - మిగతా 2 లో

## నీట్ పేపర్ లీక్

ఒకరి నుంచి ఒకరికి ఇలా పాకిపోయింది!

- ★రాజస్థాన్‌లో పేపర్ లీక్ వార్తల దుమారం
- ★లీకేజీ ఆరోపణలతో విచారణ కోసం కేసు సీబీఐకి అప్పగింత
- ★డెహ్రాడూన్ నుంచి లీకై వాట్సాప్‌లో ఫార్వార్డ్ అయిన పేపర్




జాతీయ వైద్య విద్య అర్హత ప్రవేశ పరీక్ష(నీట్-యూజీ) 2026కు సంబంధించిన ప్రశ్నాపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు దుమారం రేపుతున్నాయి. ఈ ప్రశ్నాపత్రం పలుమార్లు వాట్సాప్‌లో ఫార్వార్డ్ కావడంతో వెలుగులోకి - మిగతా 2 లో

# స్కూళ్లకు దగ్గర్లో మద్యం దుకాణాలు

- సీఎం విజయ్ సంచలన నిర్ణయం
- మూసేయాలని ఆదేశాలు
- ప్రార్థనా మందిరాలు, విద్యాసంస్థలు, బస్టాండ్లకు 500 మీటర్లలో ఉన్న మద్యం దుకాణాల మూసివేత
- రెండు వారాల్లో 717 టాస్మాక్ రిటైల్ ఔట్‌లెట్లు పూర్తిగా నిలిపివేయాలని సీఎం ఆదేశాలు

2లో




తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ రాష్ట్రంలో మద్యం నియంత్రణ దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న టాస్మాక్ మద్యం దుకాణాల్లో 717 రిటైల్ ఔట్‌లెట్లను మూసివేయాలని ఆదేశించారు. ప్రార్థనా మందిరాలు, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లకు 500 మీటర్ల పరిధిలో ఉన్న మద్యం దుకాణాలను గుర్తించి, వచ్చే రెండు వారాల్లో పూర్తిగా మూసివేయాలని స్పష్టమైన గడువు విధించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్ టాస్మాక్ మద్యం దుకాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొత్తం 4,765 టాస్మాక్ రిటైల్ షాపులు కొనసాగుతున్నాయి. వీటిలో ప్రార్థనా మందిరాలు, విద్యాసంస్థలు, బస్టాండ్ల సమీపంలో నడుస్తున్న దుకాణాలను ప్రత్యేకంగా గుర్తించేందుకు ప్రభుత్వం సర్వే చేపట్టింది. ఆ సర్వేలో మొత్తం 717 మద్యం దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా సున్నిత ప్రాంతాల పరిధిలో

## సరిహద్దులో భారత్ ఫెన్సింగ్

ఘాటుగా స్పందించిన బంగ్లాదేశ్

- ★భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మాణం
- ★బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయించిన బెంగాల్ లోని సువేందు ప్రభుత్వం
- ★కేంద్ర ప్రభుత్వంతోనే తమకు సంబంధాలు ఉంటాయన్న బంగ్లా విదేశాంగ శాఖ సలహాదారు



పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి నేతృత్వంలోని నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సరిహద్దు రక్షణపై తీసుకున్న నిర్ణయం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ముఖ్యంగా భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణం - మిగతా 2 లో

# నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలు

- ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..
- ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి
- కీలక ఆదేశాలు జారీ చేశారు.
- అంతే కాకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం


2లో



తెలంగాణలో పలుచోట్ల ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యంను కొనుగోలు చేయడంలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలతో తమ ధాన్యం, మొక్కజొన్న పంటలు దెబ్బతింటున్నాయని పలు చోట్ల దళారులు తక్కువ ధరకే విక్రయించాలని

## వలసదారులకు, టారిఫ్ లకు లింకు పెట్టిన ట్రంప్

- తమ దేశ పౌరులను వెనక్కి తీసుకోని దేశాలపై టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించినట్టు ట్రంప్ వెల్లడి
- రికార్డు స్థాయిలో 2 లక్షల మంది నేరస్థులను అరెస్ట్ చేశామని ప్రకటన
- గత 12 నెలల్లో 6 లక్షల మందికి పైగా అక్రమ వలసదారులను బహిష్కరించినట్టు వెల్లడి
- ఫెంటనిల్ డ్రగ్ స్మగ్లింగ్ 60 శాతం మేర తగ్గిపోయిందని తెలిపిన ట్రంప్
- అమెరికా చట్ట అమలు సంస్థలను గొప్ప దేశభక్తులుగా కొనియాడిన అధ్యక్షుడు



అక్రమ వలసదారుల విషయంలో తమ ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం - మిగతా 2 లో

## నేడు బీఆర్ఎస్ కీలక సమావేశం

ఎర్రవెల్లి ఫాంహౌస్‌లోనే ఫిక్స్ చేసిన కేసీఆర్

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తామే అధికారంలోకి వస్తామని బీజేపీ ప్రకటించడంతో బీఆర్ఎస్ అలర్ట్ అయ్యింది
- అందులో భాగంగా ఇవాళ కీలక సమావేశం పెట్టుకుంటోంది. దీని ద్వారా..
- నెక్స్ట్ ఎన్నికల్లో ఎలా అధికారంలోకి రావాలో నిర్ణయాలు తీసుకుంటారు.



భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంగళవారం ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కీలక సమావేశం జరగబోతోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత కొంతకాలంగా - మిగతా 2 లో

## 23 లక్షల మందికి మానసిక క్షోభ.!

నీట్ పేపర్ లీక్‌పై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..

- ★మే 3వ తేదీన నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేసినట్లు ప్రకటించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) ప్రకటించింది
- ★దీనిపై దేశ వ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు
- ★ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రంపై విరుచుకు పడ్డారు.




జాతీయ అర్హత పరీక్ష రాజస్థాన్ లోని సికార్‌లో లీకైనట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ఎన్టీయే కీలక నిర్ణయం తీసుకుంది. మే 3వ తేదీన నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. - మిగతా 2 లో

# సరిహద్దులో భారత్ ఫెన్సింగ్

మొదటిపేజీ తరువాయి – కోసం బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయంపై బంగ్లాదేశ్ ప్రభుత్వం తాజాగా స్పందించింది. భారత్ సరిహద్దుల్లో ముళ్లకంచె వేయడంపై బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సలహాదారు ఎం.హెచ్. కబీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ముళ్ల తీగలకు ఢాకా భయపడదు" అని పేర్కొంటూనే, తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భారత్ అంతర్గత రాజకీయాల్లో తాము జోక్యం చేసుకోమని, తమకు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వంతోనే సంబంధాలు ఉంటాయని ఆయన వివరించారు. సవాళ్లు ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు నాయకత్వం కట్టుబడి ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ తన ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం, అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే సరిహద్దు కంచె నిర్మాణ ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించింది. ముఖ్యమంత్రి సువేందు అధికారి తొలి మంత్రివర్గ సమావేశంలోనే బీఎస్ఎఫ్‌కు అవసరమైన భూమిని కేటాయించడం ద్వారా ఈ దిశగా బలమైన ముందడుగు వేశారు. అక్రమ చొరబాట్లను అరికట్టడమే లక్ష్యంగా చేపట్టిన ఈ చర్య ఇప్పుడు పొరుగు దేశంతో ఉన్న సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపణ

మొదటిపేజీ తరువాయి – రాజకీయాల్లో చిచ్చు రేపింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా పనిచేసిన మనోజ్ అగర్వాల్‌ను, ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) వంటి అత్యున్నత పదవిలో నియమించడం తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ నియామకాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. దీనిని 'బీజేపీ–ఈసీ చోర్ బజార్' గా అభివర్ణిస్తూ ఎక్స్ వేదికగా సంచలన పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపించిన ఆయన.. "దొంగతనం ఎంత పెద్దదైతే, దానికి లభించే ప్రతిఫలం కూడా అంత పెద్దదిగా ఉంటుంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన వ్యక్తికి ఇలాంటి కీలక పదవి ఇవ్వడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ నేతలు కూడా ఈ చర్యపై నిప్పులు చెరుగుతున్నారు. బెంగాల్ ఎన్నికలను బీజేపీ, ఈసీ కలిసి దొంగిలించాయని, అందుకు ఈ నియామకమే నిదర్శనమని మండిపడుతున్నారు. ఎన్నికల పారదర్శకతపై నీడలు కమ్ముకున్నాయని టీఎంసీ విమర్శిస్తోంది. అయితే, ఈ విమర్శలను బీజేపీ గట్టిగా తిప్పికొడుతోంది. గతంలో మమతా బెనర్జీ ప్రభుత్వం కూడా తనకు నచ్చిన బ్యూరోక్రాట్లకు పదవులు ఇచ్చి వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, మనోజ్ అగర్వాల్ నియామకం కేవలం మెరిట్ (అర్హత) ఆధారంగానే జరిగిందని సమర్థించుకుంటోంది.

# వలసదారులకు, టారిఫ్ లకు లింకు పెట్టిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి – చేశారు. అమెరికా నుంచి బహిష్కరించిన తమ దేశ పౌరులను వెనక్కి తీసుకునేందుకు నిరాకరించిన దేశాలను టారిఫ్‌లతో (సుంకాలతో) హెచ్చరించామని, దాంతో అవి వెంటనే దారికి వచ్చాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. నిన్న వైట్‌హౌస్‌లో 'పోలీస్ వీక్' సందర్భంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. "నేను అధికారం చేపట్టినప్పటి నుంచి మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో దాదాపు 2 లక్షల మంది నేరస్థులను అరెస్ట్ చేసింది. వారిని వీధుల నుంచి ఏరివేసి జైళ్లలో పెడుతున్నాం లేదా చాలా సందర్భాల్లో వారు వచ్చిన దేశాలకే తిరిగి పంపిస్తున్నాం. కొన్నిసార్లు వారి దేశాలు, 'మాకు వాళ్లు వద్దు, వారిని తీసుకోము' అని చెబుతాయి. అప్పుడు నేను, 'సరే, మీ దేశంపై 25% టారిఫ్‌లు విధిస్తాం' అని చెబుతాను. వెంటనే వారు ఫోన్ చేసి, 'వారిని తిరిగి పంపండి, సంతోషంగా స్వీకరిస్తాం' అని చెబుతారు" అని వివరించారు. ఈ పద్ధతి అద్భుతంగా పనిచేసిందని ఆయన అన్నారు. గత 12 నెలల కాలంలో హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం సుమారు 6,15,000 మంది అక్రమ వలస నేరస్థులను దేశం నుంచి బహిష్కరించిందని ట్రంప్ తెలిపారు. అలాగే, దేశ దక్షిణ సరిహద్దు ద్వారా ఒక్క అక్రమ వలసదారుడిని కూడా దేశంలోకి అనుమతించలేదని ఆయన పేర్కొన్నారు. అమెరికాను పట్టిపీడిస్తున్న ఫెంటనిల్ డ్రగ్ స్మగ్లింగ్ గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. సరిహద్దుల గుండా జరిగే ఫెంటనిల్ సరఫరా 60 శాతానికి పైగా తగ్గిపోయిందని, సముద్ర మార్గం ద్వారా వచ్చే స్మగ్లింగ్ 97 శాతం పడిపోయిందని వెల్లడించారు. ఈ విజయాలన్నీ అమెరికా చట్ట అమలు సంస్థల వల్లే సాధ్యమయ్యాయని ప్రశంసించారు. ఐసీఈ, హోంల్యాండ్ సెక్యూరిటీ, యూఎస్ మార్షల్స్, ఏటీఎఫ్, ఎఫ్‌బీఐతో పాటు రాష్ట్ర, స్థానిక పోలీసుల సేవలను కొనియాడారు. వారందరూ అద్భుతమైన దేశభక్తులని, గొప్ప వ్యక్తులని ట్రంప్ కితాబిచ్చారు.

# నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలు

మొదటిపేజీ తరువాయి – వేధిస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ క్రమంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్ కు తరలించాలని అన్నారు. అంతే కాకుండా.. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దన్నారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దని తెల్చి చెప్పారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్ కు సీఎం ఆదేశించారు.సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందేనంటూ తెల్చి చెప్పారు. ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలని, నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకూ ప్రభుత్వం వెనకాడదన్నారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్ ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్ కు తరలించేలా ప్రణాళికలుండాలన్నారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా, అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలని ఆదేశించారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్ కు రిపోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

# 23 లక్షల మందికి మానసిక క్షోభ.!.

మొదటిపేజీ తరువాయి – ఎగ్జామ్ కు ముందే ఈ పరీక్ష పేపర్ లీక్ అయినట్లు అధికారులు ధృవీకరించారు. నీట్ పేపర్ లీక్ కేసు వ్యవహారంలో 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. 'గెస్ పేపర్' పేరుతో మార్కెట్‌లోకి ఈ నీట్ ప్రశ్నాపత్రం విక్రయించినట్లు గుర్తించారు. దీనితో 100 శాతం సరి పోలినట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రశ్నాపత్రం రూ. 20 వేల నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయించినట్లు సమాచారం. అయితే..ఈ వివాదంపై దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మరోవైపు నీట్ అంశం పొలిటికల్ టర్న్ కూడా తీసుకుంది. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రంపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. విద్యార్థులు పగలూ రాత్రి కష్టపడి చదివిన రాసిన ఎగ్జామ్ లీక్ ల పేరిట క్యాన్సిల్ కావడం దారుణమన్నారు. విద్యార్థుల జీవితాలతో కేంద్రం ఆడుకొవద్దని ఫైర్ అయ్యారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైందని ఎద్దేవా చేశారు. గతంలో 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైందని ఏకీపారేశారు. జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారిందన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ కావడం వ్యవస్థలో ఉన్న వైఫల్యాల్ని బైటపెట్టాయన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని కేంద్రం సీరియస్ గా తీసుకుని వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలన్నారు. దీని వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా, వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శిక్షించాలి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# నేడు బీఆర్ఎస్ కీలక సమావేశం

మొదటిపేజీ తరువాయి – బీఆర్ఎస్‌లో యాక్టివిటీ తగ్గింది. ఐతే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి.. రెండున్నరేళ్లు అయిపోవడం, మరోవైపు బీజేపీలో యాక్టివిటీ పెరగడంతో.. మళ్లీ పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేసే దిశగా బీఆర్ఎస్ సమావేశం జరుగబోతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుంది. పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, జిల్లా–నియోజకవర్గ స్థాయి ఇన్‌చార్జీల నియామకం, కేడర్ యాక్టివేషన్, ప్రజా ఉద్యమాలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరగనుందని ఆంధ్రప్రభ రిపోర్ట్ చేసింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖు=, ప్రధాన కార్యదర్శులు, శాసనసభా పక్ష ఉపనాయకులు, మండలి సభ్యులు పాల్గొంటారు. ఈ సమావేశం ద్వారా పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని కేసీఆర్ భావిస్తున్నారని ఇండియా టుడే రిపోర్ట్ చేసింది. ఇటీవల జగిత్యాలలో నిర్వహించిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూడా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. క్షేత్ర స్థాయి వరకూ పార్టీలోని అన్ని కమిటీలనూ రద్దు చేశారు. ఒక్క పై స్థాయిలో కమిటీని మాత్రమే ఉంచారు. కొత్త కమిటీల ఏర్పాటుపై ఇవాళ చర్చిస్తారు. అలాగే.. ఇటీవల పార్టీ తీసుకున్న సంచలన నిర్ణయాల అమలు కోసం ఇవాళ ఈ సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీని కేవలం ఎన్నికలకు పరిమితం చేయకుండా, ప్రజా సమస్యలపై పోరాట పార్టీగా మలచాలని కేసీఆర్ ఆలోచిస్తారు. అలాగైతేనే పార్టీ పట్ల గ్రామ స్థాయి వరకూ ప్రజల్లో పాజిటివ్ ఫీల్ కలుగుతుందని గులాబీ బాస్ భావిస్తున్నారు.

# దేశం కోసం ఇంధనం పొదుపు చేయండి

మొదటిపేజీ తరువాయి – ఖపిలుపునిచ్చారు. ఇది ఓట్ల కోసమో, ప్రభుత్వ పథకం కోసమో కాదు. దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరి దైనందిన అలవాట్లను మార్చుకోవాలని ఆయన కోరారు. గుజరాత్‌లోని వడోదరలో జరిగిన ఓ బహిరంగ సభలో మాట్లాడిన ప్రధాని, 20 గంటల వ్యవధిలో రెండోసారి ఇంధన పొదుపు ఆవశ్యకతను నొక్కిచెప్పారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా పెరుగుతున్న ఇంధన ధరలు, సరఫరా గొలుసులో అంతరాయాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు 140 కోట్ల మంది భారతీయులు కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈసారి ప్రధాని మోదీ చేసిన విజ్ఞప్తి ఓ బడ్జెట్ ప్రకటనలాగానో, కొత్త పాలసీలాగానో లేదు. దేశం ప్రస్తుతం ఓ యుద్ధం చేయకపోయినా.. దాని పర్యవసానాలకు మూల్యం చెల్లిస్తోందని, ఈ పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ ఒక 'ఆర్థిక సైనికుడి'లా వ్యవహరించాలని ఆయన కోరారు. "140 కోట్ల మంది ప్రజలు ఒక్క అడుగు ముందుకు వేస్తే, దేశం 140 కోట్ల అడుగులు ముందుకు వేస్తుంది. అందుకే, ఈ ప్రపంచ సంక్షోభ సమయంలో నా దేశ ప్రజలకు కొన్ని ప్రత్యేక అభ్యర్థనలు చేస్తున్నాను" అని మోదీ అన్నారు.

**ప్రధాని ఈ పిలుపు ఎందుకు ఇచ్చారంటే..!**

ప్రధాని మోదీ ఈ విజ్ఞప్తి చేయడానికి బలమైన ఆర్థిక కారణాలున్నాయి. ముడి చమురు వినియోగంలో, దిగుమతిలో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశం. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ (ప్రాూజ) గణాంకాల ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో భారత్ ముడి చమురు దిగుమతులపై ఆధారపడటం 88 శాతానికి చేరింది. గతేడాది ఇదే సమయానికి ఇది 87.6 శాతంగా ఉండేది. దేశీయంగా ఉత్పత్తి నిలకడగా ఉండగా, డిమాండ్ మాత్రం భారీగా పెరుగుతుండటమే ఇందుకు కారణం. దిగుమతుల కోసం వెచ్చిస్తున్న విదేశీ మారక ద్రవ్యం కూడా ఆందోళనకరంగా మారింది. 2025 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లోనే భారత్ ముడి చమురు దిగుమతులకైన ఖర్చు 71.3 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 5.95 లక్షల కోట్లు) చేరింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 12 శాతం అధికం. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ ఇంధన పొదుపును ఒక జాతీయ బాధ్యతగా అభివర్ణించారు. "మనకు పెద్ద చమురు బావులు లేవు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ను దిగుమతి చేసుకోవాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా వీటి ధరలు విపరీతంగా పెరిగినందున, ఇంధనాన్ని పొదుపు చేసి, దానికోసం వెచ్చిస్తున్న విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు.

**ప్రధాని సూచించిన మార్గాలు**

ఇంధనాన్ని ఆదా చేసేందుకు ప్రధాని కొన్ని స్పష్టమైన సూచనలు చేశారు. వీలైనంత వరకు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. అందుబాటులో ఉన్న చోట్ల మెట్రో రైళ్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థలను ఎక్కువగా ఉపయోగించుకోవాలని సూచించారు. సొంత కార్లు ఉన్నవారు కార్‌పూలింగ్ పద్ధతిని ప్రోత్సహించాలని, ఒకే వాహనంలో ఎక్కువ మంది ప్రయాణించాలని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని పెంచడంతో పాటు సరుకు రవాణాకు రోడ్డు మార్గాల కన్నా రైలు మార్గాన్ని ఎంచుకోవడం మంచిదని తెలిపారు. ఈ చిన్న చిన్న మార్పుల ద్వారా ప్రతి ఒక్కరూ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వాములు కావచ్చని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# ఇవాళ 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా'ను కలవడం సంతోషంగా ఉంది





మొదటిపేజీ తరువాయి – బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన వీరు, గౌహతి విమానాశ్రయంలో గడ్కరీని కలిశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా' అని అభివర్ణించిన లోకేష్, ఆయనను కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జాతి నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో గడ్కరీ చూపిస్తున్న ఉత్సాహం తమందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశాన్ని వేగంగా, బలంగా నిర్మించాలన్న ఆయన తపన అమోఘమని కొనియాడారు. ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గడ్కరీ ప్రశంసించారని లోకేష్ వెల్లడించారు. ఏపీలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు నిర్మించేందుకు తాము చేస్తున్న కృషికి ఆయన ప్రోత్సాహం ఎంతో విలువైనదని లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ భేటీలో చంద్రబాబు, గడ్కరీ పలు అంశాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్

మొదటిపేజీ తరువాయి – వచ్చింది. ఈ ప్రశ్నాపత్రం ఒకచోట లీక్ అయినప్పటికీ, పలువురికి ఇది చేరుకున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మే 3వ తేదీన జరిగిన నీట్ (యూజీ) పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) వెల్లడించింది. త్వరలో కొత్త తేదీలను ప్రకటిస్తామని తెలిపింది. ఇటీవలే జరిగిన ఈ పరీక్షకు 22 లక్షలమంది విద్యార్థులు హాజరయ్యారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో, దీనిపై సమగ్ర విచారణ జరిపేందుకు సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఐ విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, విచారణ సంస్థకు కావాల్సిన అన్ని వివరాలను అందజేస్తామని ఎన్టీఏ తెలిపింది. ఇప్పటికి ఈ ఆరోపణలపై రాజస్థాన్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ) దర్యాప్తు జరుపుతోంది.

**లీకైన పేపర్.. ఒకరి నుంచి ఒకరికి ఇలా...!**

డెహ్రాడూన్‌లో ఉంటున్న సికార్ వాసి రాకేశ్ మందవారియా నుంచి ఈ పేపర్ బయటకు వచ్చింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, అక్కడి నుంచి కేరళలో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థికి చేరింది. ఈ ఎంబీబీఎస్ విద్యార్థి రాజస్థాన్‌లోని చురు ప్రాంతానికి చెందినవాడు. కేరళలో చదువుతున్న ఈ రాజస్థాన్ విద్యార్థి దీనిని సికార్ ప్రాంతానికి చెందిన తన స్నేహితులతో మే 1వ తేదీన పంచుకున్నాడు. నీట్ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలతో లీకైనట్లుగా భావిస్తున్న ప్రశ్నలు పోలి ఉండటం అనుమానాలకు తావిస్తోంది. అక్కడి నుంచి ఇది ఒక పేయింగ్ గెస్ట్ వసతి గృహం యజమాని వద్దకు చేరింది. అతడు కూడా దానిని మరికొందరు విద్యార్థులతో పంచుకున్నాడు. వీరంతా ఇతర విద్యార్థులు, కెరీర్ కౌన్సిలర్లతో పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పేపర్ అలా ఒకరి వద్ద నుంచి మరొకరి వద్దకు వాట్సాప్ ద్వారా వ్యాపించింది. ఈ పేపర్‌ను కొంతమంది ప్రింట్ తీసుకుని ఉండి ఉంటారని అనుమానిస్తున్నారు. ప్రింట్ తీసుకుని ఉంటే అలాంటి వారిని గుర్తించడం కష్టమే అవుతుంది. ఈ పేపర్ లీకేజీ గురించి పేయింగ్ గెస్ట్ వసతి గృహం యజమాని ఫిర్యాదు చేశాడు.

అయితే పేపర్ లీక్ గురించి అందరికీ తెలియడంతో దాని నుంచి తాను తప్పించుకోవడానికి ఫిర్యాదు చేసి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ పేపర్ లీక్‌కు సంబంధించి పూర్తి ఆధారాలు, అలాగే ఇది ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాలు వెల్లడి కావాల్సి ఉందని జైపూర్ పోలీసు అధికారులు చెబుతున్నారు. ఎస్ఓజీ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విశాల్ బన్సల్ మీడియాతో మాట్లాడుతూ, ఆ పేపర్‌లో 400కు పైగా ప్రశ్నలు ఉన్నాయని, వాటిలో సుమారు 120 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చినట్లు చెప్పారు. లీకైనట్లుగా భావిస్తున్న పేపర్ నీట్ పరీక్షకు కొన్ని వారాల ముందే విద్యార్థుల వద్ద ఉందని అన్నారు. ఈ ప్రశ్నాపత్రం ఎక్కడి నుంచి లీకైందనే విషయం వెల్లడి కాలేదని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల మొబైల్ ఫోన్‌లలోని వాట్సాప్‌లో కనిపించినట్లు చెప్పారు. ఈ పేపర్ లీకేజీ ఆరోపణలకు సంబంధించి ఇప్పటి వరకు 20 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో విద్యార్థులు, కెరీర్ కౌన్సిలర్లు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకు మరోసారి పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎన్టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులను విడుదల చేస్తామని తెలిపింది.

# స్కూళ్లకు దగ్గర్లో మద్యం దుకాణాలు

మొదటిపేజీ తరువాయి – కొనసాగుతున్నట్లు తేలింది. వీటిలో 276 దుకాణాలు ప్రార్థనా మందిరాల సమీపంలో ఉండగా, 186 షాపులు విద్యాసంస్థల దగ్గర, మరో 255 దుకాణాలు బస్టాండ్ల సమీపంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వీటిని వెంటనే మూసివేయాలని సీఎం విజయ్ ఆదేశాలు జారీ చేశారు. విద్యాసంస్థల సమీపంలో మద్యం దుకాణాలు ఉండటం వల్ల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతోందని చాలా కాలంగా మహిళా సంఘాలు, తల్లిదండ్రుల సంఘాలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. అలాగే ఆలయాలు, చర్చిలు, మసీదుల వంటి ప్రార్థనా మందిరాల వద్ద మద్యం విక్రయాలు కొనసాగడం భక్తులకు అసౌకర్యంగా మారిందని సామాజిక సంస్థలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా బస్టాండ్ల సమీపంలో మద్యం దుకాణాల వల్ల మహిళలు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సీఎం విజయ్ తీసుకున్న నిర్ణయాన్ని మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు స్వాగతిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రత, సామాజిక శాంతిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని తగ్గించే దిశగా ఇది కీలక అడుగుగా మారుతుందని భావిస్తున్నారు. తమిళనాడులో టాస్మాక్ దుకాణాలు ప్రభుత్వానికి భారీ ఆదాయ వనరుగా ఉన్నాయి. ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయల ఆదాయం మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది. అయినప్పటికీ మద్యం దుకాణాల సంఖ్య తగ్గించాలని చాలా కాలంగా అన్ని రాజకీయ పార్టీల నుంచీ డిమాండ్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళా ఓటర్ల నుంచి టాస్మాక్ షాపులపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతూ వచ్చింది. ఇటీవల టాస్మాక్ వ్యవహారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దృష్టికీ వెళ్లింది. గత ఏడాది టాస్మాక్ సంస్థతో పాటు అనుబంధ సంస్థలపై మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ దాడులు నిర్వహించింది. మద్యం విక్రయాలు, టెండర్లలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. దీంతో టాస్మాక్ వ్యవస్థపై రాజకీయంగా కూడా పెద్ద చర్చ నడిచింది. ఇదిలా ఉండగా, తమిళగ వెట్రి కళగం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో డ్రగ్ ఫ్రీ తమిళనాడు లక్ష్యంగా మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుబడి ఉంటామని విజయ్ హామీ ఇచ్చారు. దశలవారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని కూడా పేర్కొన్నారు. తాజాగా 717 టాస్మాక్ షాపుల మూసివేత నిర్ణయం ఆ హామీల అమలులో తొలి అడుగుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని టాస్మాక్ దుకాణాలపై కూడా సమీక్ష జరిగే అవకాశముందని సమాచారం. ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మరో దశలో అదనపు షాపులు మూసివేసే అవకాశాలపై కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీఎం విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం తమిళనాడు రాజకీయాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి – ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డుకు కొత్త సభ్యులను నియమిస్తూ చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం–2019 ప్రకారం ఈ నియామకాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

**ప్రాంతాల వారీగా కలెక్టర్ల నియామకం**

రాష్ట్రంలోని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించేలా కలెక్టర్లను ప్రభుత్వం నామినేట్ చేసింది. విశాఖపట్నం కలెక్టర్‌ను ఆంధ్ర ప్రాంతానికి ప్రతినిధిగా నియమించగా, తిరుపతి కలెక్టర్‌ను రాయలసీమ ప్రాంతానికి ప్రతినిధిగా నియమించింది. ఈ నిర్ణయం ద్వారా ప్రాంతీయ స్థాయిలో ట్రాన్స్‌జెండర్ సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.


**ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులకు అవకాశం..**

ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ స్టేట్ వెల్ఫేర్ బోర్డులో నామినేట్ సభ్యులుగా ముగ్గురు ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులకు అవకాశం కల్పించింది. కోట ప్రేమ్ సాగర్ రాయ్, నక్క జీవన్ కుమారి, బోను దుర్గలను బోర్డు సభ్యులుగా నియమించింది. ఈ నియామకాల ద్వారా ట్రాన్స్‌జెండర్లకు సంబంధించిన సమస్యలు నేరుగా ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

**రెండేళ్ల పదవీకాలం**

ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం, నియమిత సభ్యుల పదవీకాలం రెండేళ్ల పాటు ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నియామకాలు అమల్లో ఉంటాయని ఏపీ సర్కార్ స్పష్టం చేసింది. జీఓ ఎంఎస్ నంబర్14 విడుదల మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జీఓ ఎంఎస్ నంబర్14 విడుదల చేసింది. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.ట్రాన్స్‌జెండర్ సంక్షేమానికి ప్రాధాన్యం రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి అంశాల్లో మరింత సహకారం అందించేందుకు చర్యలు చేపడుతోంది. ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం–2019 అమల్లో భాగంగా సంక్షేమ బోర్డు కీలక పాత్ర పోషించనుంది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లకు సమాన హక్కులు, గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుపై రాయపాటి శైలజ హర్షం.. ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డుకు సభ్యులను నియమించడంపై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు(మంగళవారం) అమరావతి వేదికగా శైలజ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల హక్కులు, సంక్షేమంపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను మే 4వ తేదీన మంత్రి నారా లోకేశ్ దృష్టికి తాను తీసుకెళ్లానని ప్రస్తావించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేయడం కూటమి సర్కారు చిత్తశుద్ధికి నిదర్శనమని రాయపాటి శైలజ పేర్కొన్నారు.

## జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ లలిత దంపతుల వివాహా రిసెప్షన్ కు హాజరైన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట, గండేపల్లి మే 12 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పరిధిలోని పరిణయ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన రామకుర్తి నరసింహ లలితా దంపతుల వివాహ రిసెప్షన్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, బంధుమిత్రులు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఉప్పలపాడు మాజీ సర్పంచ్ అడబాల రామాంజనేయులు, తెలగరెడ్డి భద్రరావు, తెల్లగరెడ్డి ప్రకాష్, చింతపల్లి భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

192 అడుగుల ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు






**ప్రత్తిపాడు మే 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో వెలసిన 192 అడుగుల ప్రసిద్ధి గాంచిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.హనుమాన్ జయంతి మంగళవారం రావడంతో ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పలువురు ప్రముఖులు ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రుద్రాభిషేకం, తమలపాకుల పూజ,పుష్పాభిషేకం,అఖండ హారతి వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించామని పేర్కొన్నారు.ప్రజలందరూ స్వామివారి దర్శనం చేసుకుని వారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ తోట హరి,ఆలయ ప్రధాన అర్చకులు సూర్య కృష్ణ,కమిటీ సభ్యులు కేళంగి సత్యనారాయణ,ఎంవిఆర్ కృష్ణ,బస్వా రామాంజీ,రామిశెట్టి రమేష్,మద్రోతు రాంబాబు,తోట వినయ్,నీరుకొండ నాని,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత, క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక మహాసభను జయప్రదం చేయండి



**యర్రగొండపాలెం మే 12 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు సన్నిపోగా సుందరరాజు, ప్రజా సంఘాల జిల్లా అధ్యక్షులు సింగా ప్రసాద్ ఈ నెల 22 వ తేదీన మార్కాపురం పట్టణంలో దళిత క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో జరుగుచున్న ఐక్యవేదిక మహాసభ గురించి ఎర్రగొండపాలెం పట్టణంలో ఇందిరానగర్ లో ఉన్న క్రీస్తు సంఘ మందిరంలో నియోజకవర్గ అధ్యక్షులు సన్నెపోగు సుందర రాజు ఆధ్వర్యంలో సన్నాహక సభ నిర్వహించడం జరిగినది, ఈ సమావేశమునకు ఐదు మండలాలలో ఉన్న పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్లు, సెక్రెటరీ లు మరియు క్రైస్తవ నాయకులు దళిత సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది అలాగే వివిధ సంఘాలకు సంబంధించిన నాయకులు సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. 22 వ తేదీన జరగబోవుచున్న కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో ఘనంగా జయప్రదం చేయవలసిందిగా పాస్టర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు సుందర రాజు, జిల్లా ప్రజాసంఘాల అధ్యక్షులు సింగ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమమునకు మార్కాపురం జిల్లా దళిత నాయకులు ఆదిమూలపు లూకా, ఏఐసిసిసి జిల్లా సెక్రటరీ యలకపాటి ఇశ్రాయేలు, పాస్టర్స్ యూనియన్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ చాట్ల గంగయ్య, దోర్నాల మండలం గౌరవ అధ్యక్షులు సింగ ఏసుదానం, త్రిపురాంతకం మండల అధ్యక్షులు డగ్లస్, పుల్లలచెరువు మండల అధ్యక్షులు ఆశీర్వాదం, పెద్దారవీడు మండల అధ్యక్షులు కనకరాజు, ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు కొర్రపోలు జార్జి, యలకపాటి రాజు, చాట్ల ప్రేమ్ సాగర్, ఏనిబెర ప్రవీన్, భవనాసి వెంకటయ్య, పూర్ణ కంటి జేమ్స్, పేరయ్య, ఏసెబు, కోటేశ్వరరావు, మరియ బాబు, ఎల్లయ్య తదితర పాస్టర్లు, దళిత క్రైస్తవ నాయకులు పాల్గొనడం జరిగినది.

## ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి అర్బన్ సిఐ జయన్న



**పత్తికొండ మే 12 అండ భూమి న్యూస్:** ఆటో డ్రైవర్లు ఆటోలకు పోలీసు వారి క్యూ ఆర్ కోడ్ ఆటోలకు తప్పనిసరిగా ఏపించుకోవాలని తెలుపుతున్న పత్తికొం డ అర్బన్ సీఐ.జయన్న అన్నారు మంగ ళవారం సిఐ జయన్న మాట్లాడుతూ దీ నివల్ల ప్రజలకు ఆటో డ్రైవర్ కు ఉప యోగముంటుందని ఆయన తెలిపారు. క్యూఆర్ కోడ్ తప్పనిసరి వేయించుకో వాలని ఆయన తెలిపారు.ఈ క్యూఆర్ కోడ్ నందు మహిళా రక్షణ కోసం పోలీ సు వారి టోల్ ఫ్రీ నెంబర్లు కూడా పొందు పరిచి ఉండడం జరుగుతుందని ఆటో డ్రైవర్ కూడా ప్రమాద బీమా వర్తిస్తుంద ని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంక టేశ్వర్ రెడ్డి సిఐటియు మండల కార్య దర్శి ఎం.రవిచంద్ర.రంగన్న.శివాజీ నా యక్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

భక్తాదుల మధ్య పండుగ వాతావరణం నెలకొన్న నలకదొడ్డి గ్రామం.





**పత్తికొండ మే 12 (అఖండ భూమి న్యూస్):** ఘనంగా హనుమాన్ జయంతి వేడుక లు పత్తికొండ మండల పరిధిలోని నల కదొడ్డి గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షు డు బత్తిన రాజశేఖర్.హనుమాన్ యూ త్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మంగళవారం గ్రామంలో హనుమాన్ ఆ లయంలో స్వామివారికి ప్రత్యేక అలంక రణ చేసి ఘనంగా పూజలు నిర్వహిం చారు.ఉదయం నుంచే భక్తులు ఆల యానికి తరలివచ్చి ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి,ప్రధా న వీధుల గుండా కన్నుల పండుగగా ఊరేగింపు చేసి వచ్చిన భక్తాదులకు అ న్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆ నంతరం బత్తిన రాజశేఖర్ మాట్లాడు తూ గ్రామ ప్రజలంతా సుఖసంతోషాల తో ఎల్లప్పుడూ బాగుండాలని ఆంజనే య స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలని అన్నారు.ఈ వేడుకల్లో ఆల య పూజారి,హనుమాన్ యూత్ శీను, రామంజి,రామలింగ,నాగరాజు, వెంకటరాముడు, లాలప్ప,నాగరాజు తదితరు లు పాల్గొన్నారు.

## కిషోరి వికాసం వేసవి శిక్షణలో "బాలల రక్షణ, నా అవసరాలు"పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన సిడిపిఓ పూర్ణిమ





**కాకినాడ జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి, మే 12 (అఖండ భూమి న్యూస్):** కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులలో భాగంగా మంగళవారం జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, కిర్లంపూడి మండలం వీరవరం రామాలయం వద్ద, గోనేడ గ్రామ సచివాలయం వద్ద కిశోర వికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ, "కిషోరి వికాసం కార్యక్రమంలో చాలా ముఖ్యమైన అంశం 'బాలల రక్షణ మరియు నా అవసరాలు' అని అన్నారు. ప్రతి బాలికను శరీరపరంగా, మనసుపరంగా, భావోద్వేగపరంగా రక్షించడం మన బాధ్యత. ఎక్కడైనా భయం, హింస, అన్యాయం ఎదురైతే అది తప్పు అని తెలుసుకోవడం కూడా రక్షణలో భాగమే. ప్రతి బాలికకు భయం లేకుండా చదువుకోవడానికి, ఎదగడానికి సురక్షితమైన జీవితం హక్కు. మన భవిష్యత్తు బలంగా ఉండాలంటే మనం సురక్షితంగా ఉండాలి.

**ప్రతి బాలికకు ముఖ్యమైన అవసరాలు ఉన్నాయి:**

1. ఆరోగ్యం -- మంచి ఆహారం, శుభ్రత పాటించడం
2. చదువు -- నాణ్యమైన విద్య అందుకోవడం
3. భద్రత -- హింస లేకుండా జీవించడం
4. ప్రేమ మరియు గౌరవం
5. స్వేచ్ఛ -- మన అభిప్రాయం చెప్పే హక్కు

మన శరీరంపై మనకే హక్కు ఉందని తెలుసుకోవాలి. 'వద్దు' అని చెప్పడం నేర్చుకోవాలి. అనుమానం వచ్చినప్పుడు పెద్దవారికి చెప్పాలి. మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి తెలుసుకోవాలి. బాలల రక్షణ అంటే మన భవిష్యత్తును రక్షించడమే. మన అవసరాలు తీర్చినప్పుడే మనం ధైర్యంగా ఎదగలం" అని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు బాలికలలో ఆత్మవిశ్వాసం పెంచి, సురక్షితమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయి. "సురక్షితమైన బాలిక -- శక్తివంతమైన సమాజం" అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపూడి పిహెచ్సి డాక్టర్ పూజ, ఆశా సూపర్వైజర్ అమ్మాజీ, గ్రామాభివృద్ధి అధికారి, అనుబంధ నర్సు మంత్రసాని, గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త, పర్యవేక్షకురాలు బుసమ్మ, కరీమునిషా అంగన్వాడీ కార్యకర్త , కిషోరి బాలికలు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం పాతాళ గంగ రహదారిలో ఉన్న హనుమాన్ టెంపుల్ లో హనుమాన్ జయంతి







**శ్రీశైలం మే 12 (అఖండ భూమి న్యూస్):** హనుమజ్జయంతిని పురస్కరించుకుని భక్త ఆంజనేయ విశేషపూజలు నిర్వహించబడ్డాయి. శ్రీశైలంలోని పాతాళగంగమార్గంలో శ్రీ భక్తాంజనేయస్వామివారి ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. లోక కల్యాణం కోసం జరిపిన ఈ విశేషపూజలలో భాగంగా ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలలో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి, వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని అర్చకులు సంకల్పాన్ని చెప్పారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం భక్తాంజనేయస్వామి వారికి ఆయా సూక్తాలతో పంచామృతాభిషేకం, జలాభిషేకం జరిపించబడ్డాయి. తరువాత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తరపూజ, నాగవల్లిదళపూజ ఆకుపూజ వడమాల సమర్పణ, పుష్పార్చన జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి,యం . శ్రీనివాసరావు, దేవస్థానం అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాల్లో "యోగా"

- 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఆసనాలు
- డిగ్రీ విద్యార్థులకు పీజీ ఎంట్రన్స్ పై అవగాహన కార్యక్రమం
- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లిమే 12(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "విద్యా వారోత్సవాల్లో" భాగంగా మంగళవారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో యోగా కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈనెల 11 నుంచి 17 వరకు వారం రోజులపాటు విద్యా వారోత్సవాలు నిర్వహించ నున్నట్లుప్రిన్సిపాల్ పేర్కొన్నారు.రెండో రోజు కళాశాల వరండాలో ప్రిన్సిపాల్ అలాగే బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు వివిధ యోగాసనాలు వేశారు.యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు.ప్రతిరోజు ప్రాణాయామం వంటివి చేసుకోవాలని పిలుపునిచ్చారు.



**పీజీ ఎంట్రెన్స్ పై అవగాహన**

అనంతరం విద్యా వారోత్సవాల్లో భాగంగానే డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు పీజీ ఎంట్రెన్స్ పరీక్షలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో ఉన్న పట్టు మేరకు పీజీలో చదివేందుకు సబ్జెక్టును ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...



## అత్యధిక అప్పు ఉన్న టాప్ 10 రాష్ట్రాల జాబితా

అగ్రస్థానంలో ఏ రాష్ట్రం.. తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఏమిటి..?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 12 (అఖండ భూమి న్యూస్);** భారతదేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై ఇటీవల ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ముఖ్యంగా తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో, ఆ రాష్ట్ర అప్పుల భారంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ క్రమంలో దేశంలో అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రాలు ఏవి? ఏయే రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉంది? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం. భారత రాష్ట్రాలలో తమిళనాడు అత్యధిక రుణభారం గల రాష్ట్రం. అయితే, తమ ఆదాయానికి మించి అప్పులు చేసిన రాష్ట్రాలు కూడా జాబితలో ఉన్నాయి. ఒక రాష్ట్రం తన జీడీపీతో పోలిస్తే ఎంత అప్పు కలిగి ఉంది? అలాగే దాని నిష్పత్తి ఎంత అనే దాని ఆధారంగా రుణ తీవ్రతను లేదా ప్రమాదాన్ని లెక్కించవచ్చు.

అత్యధిక అప్పు ఉన్న టాప్ 10 రాష్ట్రాల జాబితా:

తాజా గణంకాల ప్రకారం, రాష్ట్రాల వారీగా ఉన్న అప్పుల (రూపాయిల విలువలో) వివరాలు ఇలా ఉన్నాయి:

తమిళనాడు: రూ. 9.6 లక్షల కోట్లు
ఉత్తరప్రదేశ్: రూ. 8.6 లక్షల కోట్లు
మహారాష్ట్ర: రూ. 8.1 లక్షల కోట్లు
కర్ణాటక: రూ. 7.3 లక్షల కోట్లు
పశ్చిమ బెంగాల్: రూ. 7.1 లక్షల కోట్లు
రాజస్థాన్: రూ. 6.4 లక్షల కోట్లు
ఆంధ్రప్రదేశ్: రూ. 5.6 లక్షల కోట్లు
మధ్యప్రదేశ్: రూ. 5.3 లక్షల కోట్లు
గుజరాత్: రూ. 4.9 లక్షల కోట్లు
కేరళ: రూ. 4.7 లక్షల కోట్లు

అప్పు వి ఎస్ జీఎస్డీపీ (జి.ఎస్.డి.పి) నిష్పత్తి అంటే ఏమిటి?

కేవలం అప్పు మొత్తాన్ని చూసి ఒక రాష్ట్రం ఆర్థికంగా ప్రమాదంలో ఉందని చెప్పలేము. ఆ రాష్ట్ర ఆదాయం (జి.ఎస్.డి.పి - -గ్రాస్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్ ) ఎంత? ఆ ఆదాయానికి అప్పుకు ఉన్న నిష్పత్తి ఎంత? అనేదే అసలైన కొలమానం. ఆదాయం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఎక్కువ అప్పు చేసినా దానిని తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సాధారణంగా ఈ నిష్పత్తి 30% కంటే తక్కువగా ఉంటే ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగా ఉన్నట్లు భావిస్తారు.


ఆందోళనకరంగా ఉన్న రాష్ట్రాలు: అప్పు-జీఎస్డీపీ నిష్పత్తి ప్రకారం చూస్తే కొన్ని రాష్ట్రాలు పరిమితికి మించి అప్పులు చేసినట్లు తెలుస్తోంది. అందులో..

పశ్చిమ బెంగాల్, కేరళ: ఈ రెండు రాష్ట్రాల్లో అప్పుల నిష్పత్తి 30% కంటే ఎక్కువగా ఉంది.

పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్: ఈ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కూడా అప్పుల భారంతో ఒత్తిడికి లోనవుతోంది.

మెరుగైన స్థితిలో ఉన్నవి: మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఒడిశా వంటి రాష్ట్రాలు అప్పులు చేస్తున్నప్పటికీ, వాటి ఆదాయంతో పోలిస్తే అప్పుల నిష్పత్తి నియంత్రణలోనే ఉంది. కర్ణాటక కూడా ఈ విషయంలో స్థిరమైన ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తోంది. అభివృద్ధి పనుల కోసం అప్పులు చేయడం సాధారణమే అయినా, అవి రాష్ట్ర ఆదాయానికి మించి ఉండకూడదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెరుగుతున్న అప్పుల భారం భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభావం చూపవచ్చు.

## డి ఎ సి కోడ్ ఫోన్లో అడిగితే చెప్పొద్దు: ఎల్పీజీ సంస్థల హెచ్చరిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 12 (అఖండ భూమి న్యూస్);** గ్యాస్ ఏజెన్సీ అధికారులమంటూ ఫోన్ చేసి, డెలివరీ అథెంటికేషన్ కోడ్ (డీఏసి) తెలుసుకుని మోసగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారని ఇండేన్, హెచ్పీ, భారత్ గ్యాస్ సంస్థలు హెచ్చరించాయి. కోడ్ చెప్పకపోతే సిలిండర్ బుకింగ్ రద్దవుతుందని భయపెట్టి, ఆ కోడ్తో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారని తెలిపాయి. డెలివరీ బాయ్ ఇంటికి సిలిండర్ తెచ్చినప్పుడు మాత్రమే డీఏసి కోడ్ చెప్పాలని, ఫోన్లో ఎవరూ అడగరని స్పష్టం చేశాయి..

## మాచవరంలో జనాభా గణన సర్వే శరవేగంగా కొనసాగుతుంది.

తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం మే 12 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనాభా గణన 2027 కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతుందని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని మాచవరం గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న జనాభా గణన సర్వేను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ ప్రాంతాల్లో గృహాలను సందర్శించి ఎనిమినేటర్లకు ఇంటింటికి సేకరిస్తున్న వివరాలను ఆయన పరిశీలించారు గృహాల సంఖ్య నివాస స్థితి త్రాగునీరు విద్యుత్ మరుగుదొడ్డు వంట ఇంధనం ఇంటర్నెట్ సౌకర్యం వంటి సామాజిక మరియు ఆర్థిక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని మొబైల్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసే విధానాన్ని సమీక్షించారు డేటా నమోదు సమయంలో కచ్చితంగా సమగ్రత మరియు సమయపాలన పాటించాలని ఎనిమినేటర్లకు సూచించారు ప్రతి ఇంటికి తప్పకుండా సందర్శించి ఎవరు నిగలకుండా పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సహకారంతోనే విశ్వసనీయమైన సమాచారాన్ని సేకరించాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు

# జగ్గంపేటలో 16 మంది లబ్ధిదారులకు రూ. 21 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన... జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్


కులమత, పార్టీల భేదం లేకుండా ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం -- జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లాజగ్గంపేట, మే 12 (అఖండ భూమి న్యూస్):** పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య, ఆర్థిక అవసరాలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ గారు అన్నారు. మంగళవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 16 మంది లబ్ధిదారులకు రూ. 21 లక్షల విలువైన నగదు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, "ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచే మహోన్నత సంస్కృతి తెలుగుదేశం ప్రభుత్వానిది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమే పరమావధిగా పాలన సాగిస్తున్నారు అని. అనారోగ్యంతో బాధపడే ప్రతి పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారు" అని కొనియాడారు. జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన కృషి వల్లే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. "ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో కులమతాలు, పార్టీల భేదాలు లేవు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తున్నాం. ఇదే మా ప్రభుత్వ విధానం, ఇదే మా నాయకుల లక్ష్యం" అని నవీన్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశి బాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లెబ్బు,బస్వా చినబాబు, వేములకొండ జోగారావు టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం, నాయకుల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం మే 12 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామివారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగానిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## పట్టణంలో ముమ్మరంగా కొనసాగుతున్న జనగణన



**చిలకలూరిపేట మే 12 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో ప్రస్తుతం జన గణన ప్రక్రియ మొదటి దశ అత్యంత వేగంగా, డిజిటల్ పద్ధతిలో కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మే 1 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం పట్టణంలోని అన్ని వార్డులు, సచివాలయాల పరిధిలో ముమ్మరంగా సాగుతోంది. ఈ దశలో ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి నివాస గృహాల పరిస్థితి, అందులోని సౌకర్యాలు (తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటివి) మరియు ఆస్తుల వివరాలను సేకరిస్తున్నారు. గతంలో లాగా కాగితాలపై కాకుండా, ఈసారి మొబైల్ యాప్‌ల ద్వారా నేరుగా డిజిటల్ రూపంలో డేటాను నమోదు చేస్తున్నారు. పౌరులు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు కూడా కల్పించారు. ఇలా నమోదు చేసుకున్న వారి వివరాలను ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ధ్రువీకరిస్తారు. చిలకలూరిపేట మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయాల సిబ్బంది ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటున్నారు. పట్టణంలోని 29 సచివాలయాల పరిధిలో ఉన్న సుమారు 32,764 గృహాల సమాచారాన్ని సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే సచివాలయాల వారీగా సూపర్ వైజర్లను నియమించి, క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు.మంగళవారం నాడు జనగణన ప్రక్రియ సూపర్ వైజర్లు మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ పొత్తూరి సుబ్బారావు, రెవిన్యూ ఇనస్పెక్టర్. లు ఖాదర్ ,గిరిబాబు , టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ మేనేజర్ మొహియుద్దీన్,ఎకౌంట్ సెక్షన్ ఆంజనేయులు,జి.ఎస్.డబ్ల్యూ మేనేజర్ రాఘవేంద్ర, తదితరులు జనగణన ప్రక్రియ లో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## బాధితులకు సెల్ ఫోన్లు అందజేసిన పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు



**మాచవరం మే 12 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 నుండి 2026 సంవత్సరం వరకు సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులతో వారి వివరాలు కనుక్కొని 10 సెల్ ఫోన్ లను పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు మంగళవారం అందజేశారు గతంలో మీరు సెల్ ఫోన్ పోయిన సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశా అని ప్రత్యేక యాప్ ద్వారా సిగ్నల్స్ కు ఆధారంగా ఈ ఫోన్లను గుర్తించి వీటిని స్వాధీనం చేసుకున్నామన్నారు ఈ సందర్భంగా సెల్ఫోన్ తీసుకున్న బాధితులు పిడుగురాళ్ల సిఐ వెంకటరావు మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## మాచవరంలో జనాభా గణన సర్వే శరవేగంగా కొనసాగుతుంది. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం మే 12 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనాభా గణన 2027 కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతుందని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని మాచవరం గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న జనాభా గణన సర్వేను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ ప్రాంతాల్లో గృహాలను సందర్శించి ఎనిమినేటర్లకు ఇంటింటికి సేకరిస్తున్న వివరాలను ఆయన పరిశీలించారు గృహాల సంఖ్య నివాస స్థితి త్రాగునీరు విద్యుత్ మరుగుదొడ్డు వంట ఇంధనం ఇంటర్నెట్ సౌకర్యం వంటి సామాజిక మరియు ఆర్థిక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని మొబైల్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసే విధానాన్ని సమీక్షించారు డేటా నమోదు సమయంలో కచ్చితంగా సమగ్రత మరియు సమయపాలన పాటించాలని ఎనిమినేటర్లకు సూచించారు ప్రతి ఇంటికి తప్పకుండా సందర్శించి ఎవరు నిగలకుండా పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సహకారంతోనే విశ్వసనీయమైన సమాచారాన్ని సేకరించాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు

## పిల్లుట్లలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు




**మాచవరం మే 12 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిల్లుట్ల గ్రామంలోని శ్రీ రామదూత హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్త తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు దంపతులు స్వామి వారికి ఆకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ అన్ని పఠించారు. అనంతరం భక్తులకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారు జామున ఆంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అనంతరం ప్రత్యేక పూలతో తమలపాకులతో అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు స్వామివారిని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు

## 14. కిలోల గంజాయి ముగ్గురు అరెస్ట్. ఒకరు పరారీ



**జి.మాడుగుల, మే 12 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సాయిరాం పడాల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... 12-05-2026 తేదీన క్రైం నంబర్ 24/2026గా సెక్షన్లు 20(ఏ)(అఅ)(దీ), 25 తీ/ష 8(ఏ) ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులు ఉన్నారని, వారిలో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. మరో నిందితుడు (ఏ-2) పరారీలో ఉండగా అతడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కేసులో 14 కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, ఒక మోటార్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సాయిరాం పడాల్ పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. పోలీసు సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## మాచవరం సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు





**మాచవరం మే 12 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని ఆర్యవైశ్య సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానం అలాగే పద్మశాలి సంఘం వారి రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహానికి మహిళలు 108 బిందులతో జలాభిషేకంతో పాటు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని వడలు వివిధ రకాల పిండి పదార్థాలతో ప్రత్యేక పూలతో తమలపాకులతో అలంకరించారు. ఆలయ పూజారి కృష్ణ కాంతాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయా దేవస్థానంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉచిత ప్రసాదాలు అందజేశారు జై హనుమాన్ జై జై హనుమాన్ నినాదాలతో దేవాలయాలు మారు మ్రోగాయి

## ఉపాధి శ్రామికులకు పని ప్రదేశంలోనే సౌకర్యాలు కల్పించాలి. క్లస్టర్ ఏపీ డి వెంకట సత్యనారాయణ




**మాచవరం మే 12 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి శ్రామికులకు పని ప్రదేశంలోనే సౌకర్యాలు కల్పించాలని గురజాల క్లస్టర్ ఏపీ డి వెంకట సత్యనారాయణ అన్నారు. మంగళవారం మాచవరం మండలం కొత్తపాలెం తురకపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా మాస్టర్ వెరిఫికేషన్ నిర్వహించారు టార్గెట్ ప్రకారం శ్రామికులకు పని చేయించాలని కొలతర ప్రకారం పని చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఎన్ఎంఎంఎస్ శ్రామికుల హాజరను పరిశీలించి స్వయంగా హాజర వేశారు ఆయన వెంట ఉపాధి హామీ ఎపిఓ కోటిరెడ్డి టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు

## కొంతంగిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు పూరిల్లు దగ్ధం

లక్షల ఆస్తి అగ్నికి ఆహుతి

ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాలతో బాధితులకు సాయం అందించిన వెన్నా శివ



**మే 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఎస్సీ పేటలో కుంచే వీర్రాజు,కుంచే ఆనందరావు,కుంచే శ్రీను,గుడ్ల వాసు కుటుంబాలు నివసిస్తున్న రెండు పూరిళ్లలో మంగళవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.స్థానికులు,కుటుంబ సభ్యులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు వేగంగా వ్యాపించి రెండు ఇళ్లను పూర్తిగా దగ్ధం చేశాయి.ప్రమాదంలో సుమారు రూ.4 లక్షల నగదు,బంగారు ఆభరణాలు,గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెంటనే స్పందించి,టీడీపీ సీనియర్ నేత,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్ వెన్నా శివతో పాటు మండల టీడీపీ అధ్యక్షులు బద్ది రామారావును ఘటనాస్థలికి పంపించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు బియ్యం,నూతన దుస్తులు,కూరగాయలు,నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని,ఎమ్మెల్యే సత్యప్రభ నూతన గృహాల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను,అంజాల రామకృష్ణ,బద్ది వెంకటరమణ,సర్పం అన్నపూర్ణ,సర్పం గోవిందు,సర్పం జయబాబు,నడిగట్ల ఏడుకొండలు,బద్ది లోవరాజు,రామకృష్ణ,పులుగు సత్తిబాబు,బర్ల ఎతిమాని తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్క తల్లిదండ్రులు సహకరించాలి. సిడిపిఓ రాజేశ్వరి



**మాచవరం మే 12 (అఖండ భూమి న్యూస్):** బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని పిడుగురాళ్ల ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి అన్నారు. మంగళవారం మాచవరం మండలం పిల్లుట్ల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో కిషోర్ వికాస్ సమ్మర్ క్యాంపియన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ సమాజంలో పిల్లలు వారి యొక్క వ్యక్తిగత అలవాట్లు మనోభావాలు సమాజాల పట్ల అవసరాలను గుర్తించి వారికి మంచి నడవడిక వచ్చేలా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు అలాగే బాల్యవివాహాలను నిషేధించామని ఎక్కడైనా జరుగుతుంటే వెంటనే తమకు తెలియజేయాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ కన్వీనర్ శ్రీనివాసరావు అంగన్వాడి క్లస్టర్ సూపర్వైజర్ కోటేశ్వరి అంగన్వాడీ కార్యకర్తలు కిషోర్ బాలికలు గర్భవతులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా అంగన్వాడీ కేంద్రాల్లో కిశోరి వికాసం కార్యక్రమం



**పుల్లలచెరువు మే 12 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం అంగన్వాడీ కేంద్రాల్లో కిశోరి వికాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి భవానీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నాయుడుపాలెం ఏరియా లో ఉన్న ప్రతి ఒక్క కిశోర బాలికలు తమ పరిధిలో స్వచ్ఛత పాటించాలని తెలిపారు. ఆకు కూరలు తింటే రక్త హీనతను అధిగమించవని పేర్కొన్నారు.అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్న ఘనమైన పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా తమ పిల్లలను అంగన్వాడీ స్కూళ్లో చేర్చాలని కోరారు.కౌమార దశ పై కిశోర బాలికలకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ముండ్ల ప్రసన్న ,జయమ్మ,కాశమ్మ ,ఆశాలు వెంకటమ్మ, జాన్ బి , కిశోర బాలికలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వైభవంగా శ్రీ హనుమాన్ శోభా యాత్ర భారీ బైక్ ర్యాలీతో భక్తి ప్రభంజనం

ర్యాలీ ప్రారంభించిన ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట, మే 12 (అఖండ భూమి న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా జగ్గంపేటలో శ్రీ హనుమాన్ శోభా యాత్ర కమిటీ ఆధ్వర్యంలో భక్తి, శక్తి, ఐక్యతకు ప్రతీకగా భారీ బైక్ ర్యాలీ అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై కాషాయం రంగు హనుమాన్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. భక్తి పరవశత తో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన యాత్ర మెయిన్ రోడ్, కోనేరు, పల్లపు వీధి, చెరువు గట్టు, సినిమా సెంటర్ మీదగా పాత పోలీసు స్టేషన్ వరకు కొనసాగింది. మార్గమంతా "జై హనుమాన్! జై శ్రీరామ్!" నినాదాలతో దద్దరిల్లింది. భారీ భక్తజన సందోహంలి: కాషాయ జండాలతో, భక్తి పారవశ్యంతో తరలివచ్చిన దైవభక్తులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని శోభా యాత్రను విజయవంతం చేశారు. ఆధ్యాత్మిక శోభలి: యాత్ర అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, ప్రాంతమంతా భక్తిమయంగా మారింది. ఈ కార్యక్రమం జగ్గంపేటలో హనుమాన్ భక్తి పట్ల ప్రజల్లో ఉన్న అభిమానాన్ని మరోసారి చాటి చెప్పింది. ఈ కార్యక్రమంలో శోభాయాత్ర కమిటీ సభ్యులు స్వామి పాబోలు ,పల్లా రాము,ఏనుగు సుబ్రహ్మణ్యం (ఖండ కార్యవాహ), ఈగల సూర్యనారాయణ మాష్టారు, ఎం వెంకట సూరి, మాతంశెట్టి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఆర్ఎస్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ 5వ వార్షిక మహోత్సవాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో వెలసిన శ్రీ రేణుక జమదగ్ని దేవాలయ 5వ వార్షిక మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ నెల 9వ తేదీన ప్రారంభమైన ఈ వేడుకలు ఐదు రోజుల పాటు వైభవంగా సాగనున్నాయి. గత శనివారం (మే 09) నాడు సత్యనారాయణ వ్రతాలతో ఈ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. అనంతరం ఆదివారం రోజున గ్రామస్తులందరూ కలిసి లంద కాడికి వెళ్లడం, సాయంత్రం వేళల్లో పోచమ్మ మరియు గంగ బోనాల సమర్పణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నిన్న సోమవారం ఉదయం పుట్టకు ధని పోసే కార్యక్రమాన్ని నిర్వహించగా, సాయంత్రం ఎల్లమ్మ బోనాల వేడుకను భక్తులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం (మే 12) ఉదయం 11:30 గంటలకు శ్రీ రేణుక ఎల్లమ్మ - జమదగ్నిల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర ఘట్టాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన రేపు బుధవారం (మే 13) నాడు విందు కార్యక్రమాలు (విందులు) జరగనున్నాయి. "భక్తులందరూ సకాలంలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని" సంగమేశ్వర్ గౌడ సంఘం సభ్యులు కోరుతున్నారు. ఈ వార్షికోత్సవాల నేపథ్యంలో సంగమేశ్వర్ గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పల్లె రామస్వామి గౌడ్, పోష గౌడ్, గుర్రప్ప స్వామి గౌడ్, గుర్రం నార గౌడ్, రంగా గౌడ్, గుర్రపు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి కుమారుడు భగీరథ్ లొంగిపోవాలి

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన పోక్సో (గూజూూ) కేసులో భగీరథ తక్షణమే పోలీసులకు లొంగిపోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికపై లైంగిక దాడి ఆరోపణలతో బండి భగీరథపై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో పరారీలో ఉన్న ఆయన తక్షణమే లొంగిపోవాలని అన్నారు ఈ కేసులో పోలీసుల విచారణ ఆలస్యం కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే దర్యాప్తు వేగవంతం చేయాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారన్నారు రాజకీయ ఒత్తిళ్లు లేవనడానికి ప్రజా ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందనడానికి కేసు దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి మహిళ ఐపీఎస్ పర్యవేక్షణలో కొనసాగాలని ఆదేశాలు జారీ చేయడమే నిదర్శనమన్నారు బండి భగీరథ్ గతంలో విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేస్తూ దాడులకు పాల్పడ్డాడన్నారు ఇకనైనా ఆయన తక్షణమే పోలీసుల ఎదుట లొంగిపోవాలన్నారు

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన : నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ హైదరాబాద్ మే 12 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీ సంక్షేమం మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా మంత్రికి ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు..అదేవిధంగా, మంత్రి నివాసంలోనే ఉన్న తెలంగాణ షీప్ అండ్ గోట్స్ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లే సరిత మరియు పద్మశాలి కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ లను కూడా పున్న కైలాష్ నేత కలిశారు..నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్లకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో వారు చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు..తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే అంశంపై చర్చించారు..మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కార్యకర్తలు ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు..ఈ మర్యాదపూర్వక భేటీలో పున్న కైలాష్ నేత వెంట నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, అభిమానులు, పార్టీ శ్రేయోభిలాషులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..మంత్రిని కలిసిన వారిలో జిల్లా ముఖ్య నేతలు తమ ప్రాంత సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ. కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ తమ పదవికి రాజీనామా చేయాలని మంగళవారం దోమకొండలో మండల కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఆయన కొడుకు బండి భగీరథ్ ను పోక్సో కేసులో అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్, సర్పంచు ఐరేని నర్సయ్య, నత్తి సంజీవ్, తీగల తిరుమల గౌడ్ , మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, దోమకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పోగులు సాయిలు, మండల నాయకులు నర్సారెడ్డి, శంకర్ రెడ్డి, సిద్ధారెడ్డి, నల్లపు శ్రీనివాస్, కొండ ఆంజనేయులు, నయీమ్, సుధాకర్, మల్లేశం, రాజు, నరేష్, ఈశ్వర్ గౌడ్, నర్సింలు, నరేష్ రెడ్డి, మమ్మద్, బాల్ రాజు, బత్తిని సిద్ధరాములు, కలీం, పెంటయ్య, సాకలి నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ లో ప్రారంభమైన బిపిఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో క్రికెట్ కోలాహలం మొదలైంది. స్థానిక యువత ఉత్సాహాన్ని ప్రోత్సహించేలా ఏర్పాటు చేసిన డీపీఎల్ దోమకొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ లు మంగళవారం ప్రారంభించారు. మైదానంలో స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. సర్పంచ్ ఐరేని నరసయ్య మాట్లాడుతూ ఆరోగ్యం, ఐక్యతకు క్రీడలే మార్గం దోమకొండ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ఈ టోర్నమెంట్ ఉద్దేశమని తెలిపారు క్రీడలు కేవలం వినోదం కోసమే కాదు, యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయి అని ఆయన పేర్కొన్నారు. దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి టోర్నమెంట్లు యువతకు గొప్ప వేదికలని అన్నారు. ఆటలో గెలుపోటముల కంటే కూడా క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వక వాతావరణంలో పోటీపడాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆదిత్రీ వారియర్స్, ఎన్ పి ఎస్ డామినేటర్స్, సుబ్బు స్ట్రైకర్స్, మహేష్ రాయల్స్, ఎస్బిఐ, ఎస్వీ రైజర్స్, సర్పంచ్ ఆర్మీ, ఎంజి బ్లాస్టర్స్ మొత్తం ఎనిమిది జట్లు దోమకొండ ప్రీమియర్ లీగ్ లో తలపడుతున్నాయి. ప్రారంభ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌ను వీక్షించేందుకు గ్రామస్తులు, క్రీడాభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐరన్ నరసయ్య మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సీతారామ్ మదు, అంచనూర్ సర్పంచ్ జనగామ నరేష్ ,వార్డ్ సభ్యులు పాలకుర్తి శేఖర్, బత్తిని సిద్ధరాములు, బీసు సతీష్ మల్లేశం, నగరపు ఎల్లయ్య, భూపాల్ సంతోష్ , బావి శరత్చంద్ర, నాగారపు హరీష్, శ్రీనాథ్, సుమన్, మహేష్,గ్రామ పెద్దలు,స్థానిక క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి : కొమ్ము గణేష్...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 12 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న తీవ్ర ఆలస్యంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు ధాన్యం తూకం, రిజిస్ట్రేషన్, తరలింపు వంటి ప్రక్రియల్లో నిర్లక్ష్యం కారణంగా కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని కొమ్ము గణేష్ ఆరోపిస్తున్నారు..కొన్ని చోట్ల సరిపడా సిబ్బంది లేకపోవడం, గన్నీ బ్యాగుల కొరత, మరి ముఖ్యంగా లారీల అందుబాటు లేకపోవడం వల్ల కొనుగోలు ప్రక్రియ మరింత ఆలస్యమవుతోందని తెలిపారు..ఎండలో, వర్షాల్లో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..ఆలస్యం కారణంగా ధాన్యం నాణ్యత దెబ్బతిని రైతులకు ఆర్థిక నష్టం కలిగే ప్రమాదం ఉందని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు..అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన సిబ్బంది, గన్నీ బ్యాగులు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాని కొమ్ము గణేష్ కోరారు, రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు...

# పొలంలో బోర్ ని జెసిపితో తొలగించడంతో కేసు నమోదు. ఎస్సై పవన్ కుమార్

**మాచవరం మే 12 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిల్లుట్ల గ్రామంలోని కస్తూరి భాయ్ పాఠశాల సమీపంలో మల్లవోలు గ్రామానికి చెందిన ఎస్సి కులానికి చెందిన ఈ ఊరి రాజశేఖర్ అతనికి గవర్నమెంట్ వారు ఇచ్చిన డీకే పట్టా భూమిలో ,పక్క పొలం వారు అక్రమంగా ప్రవేశించి పొలంలోని బోరుని జెసిపితో తీసివేయించారని బాధితుడు రాజశేఖర్ మాచవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ పవన్ కుమార్ మంగళవారం తెలిపారు రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద మాచవరం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు

# శ్రీశైలం ఘాట్‌లో అదుపు తప్పిన బస్సులు..తప్పిన పెను ప్రమాదం

లోయలోకి దూసుకెళ్లి బస్సు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు

రెయిలింగ్‌ను ఢీకొట్టి నిలిచిన మరో బస్సు దోర్నాల....



**మే 12 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుంచిదోర్నాల వైపు వస్తోంది. ఘాట్‌రోడ్డులో ఎదురొచ్చిన వాహనాలకు సైడిచ్చే క్రమంలో రోడ్డు మార్జిన్ దిగిం ది.అప్పటికే అక్కడ వర్షపు జల్లులు పడుతుండటంతోపాటు వేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఇనుప రిటైనింగ్ వాల్‌ను దాటి లోయలోకి దూసుకెళ్లింది.అందులో ఉన్న 30మంది భయాందోళనతో కేకలు వేశారు.అయితే,ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో వాటిని ఢీకొట్టి బస్సు నిలిచిపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.అదే సమయంలో ఆ బస్సు వెనుకవస్తున్న ఇంద్ర బస్సు కూడా వేగం అదుపు కాక రోడ్డు పక్కన ఉన్న రక్షణ ఇనుప కమ్మీలను ఢీకొట్టి నిలిచిపోయింది.అందులో ఉన్న 12 మంది భయాందోళనకు గురయ్యారు.

# బాలికల ఆత్మవిశ్వాసంతోనే ఉజ్వల భవిష్యత్తు: ఐసీడీఎస్ సీడీపీవో శ్రీగౌరి

-కిశోర బాలికలకు పోషకాహారం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

-పోలవరం, గైరంపేట గ్రామాల్లో ఘనంగా జరిగిన 'కిశోరి వికాసం' కార్యక్రమం





**గొలుగొండ మే 12 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని పోలవరం మరియు లింగంపేట పంచాయతీ శివారు గైరంపేట అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం 'కిశోరి వికాసం' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ సీడీపీవో శ్రీగౌరి మాట్లాడుతూ, బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసినప్పుడే సమాజంలో వారికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. చదువుతో పాటు ఆరోగ్యం మరియు వ్యక్తిత్వ వికాసంపై ప్రతి బాలిక ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా కిశోర బాలికలు రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఉండాలంటే పోషకాహారం తీసుకోవడం అనివార్యమని శ్రీగౌరి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని, శారీరక మార్పుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి బాలిక తనలోని అంతర్లీన ప్రతిభను గుర్తించి, నిర్దేశించుకున్న లక్ష్యాల దిశగా ధైర్యంగా సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రాఘవ, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో కిశోర బాలికలు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి.

-ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు.



**ప్రత్తిపాడు మే 12 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన కిర్లంపూడిలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ముద్రగడ గిరిబాబుకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ప్రజలందరిపైనా స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు...!

చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్. కోడి శ్రీనివాసులు

నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**చండూరు మున్సిపాలిటీ మే 12 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు..మున్సిపాలిటీ పరిధిలో చాలామంది బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని, బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల మున్సిపాలిటీలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కొట్లాటలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అన్నారు..ఎక్సైజ్ అధికారులు, పోలీస్ శాఖ వారు బెల్ట్ షాపులపై నిఘా పెట్టాలని, నిర్వహించిన వారిపై కేసులు పెట్టి, జరిమానాలు విధించి, బైండోవర్లు చేయాలని అన్నారు..చండూరు మున్సిపాలిటీ పరిధిలో చాలా వీధులలో బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, ఉదయం 5 గంటల నుండి మద్యం సేవించి చాలామంది మద్యానికి బానిసలు అయ్యారని అన్నారు..మద్యానికి బానిస కాకుండా కుటుంబాలు మరియు సమాజం బాగుండాలని మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిత్యం బెల్ట్ షాపుల నివారణకు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు.. వారితో పాటు చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా వెంకన్న, 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాత-జనార్ధన్, 1వ వార్డు కౌన్సిలర్ తెలుకుంట్ల రాజకుమారి-చంద్రశేఖర్, 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ-శ్రీనివాసులు, 2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్, 5వ వార్డు కౌన్సిలర్ కోన్ రెడ్డి మధు, 3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాత-యాదవ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ-మారయ్య, కో-ఆప్షన్స్ సభ్యులు ఖలీల్, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సలీమా-షరీఫ్, మొగదాల సత్తమ్మ ఉన్నారు...

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 12 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాల పై నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో చండూరు ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం భరత్ చంద్ర గార్డెన్ లో పోలీస్ కళాబృందంతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడిపినచో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నావని ఈ ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయినీ తెలియజేయడం జరిగింది..ముఖ్యంగా యువత మద్యం గంజాయి చెడు వ్యసనాలకు అలవాటుపడి వారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పిల్లలు చెడు వ్యసనాల అలవాటు కాకుండా తల్లిదండ్రులు ఎప్పుడు వారిపై దృష్టి పెట్టాలని, అదేవిధంగా మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని తెలియజేయడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్.కోడి శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది..వీరితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, ఏఎస్ఐ శ్రీరాములు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు..కార్యక్రమంలో కళాబృందం ఇంచార్జ్ హుస్సేన్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు...

# గజ్జెనపూడిలో కిశోరి వికాసం సమ్మర్ సెషన్-4 విజయవంతం

బాలల రక్షణపై అవగాహన కల్పించిన సిడిపివో పద్మావతి



**ప్రత్తిపాడు, మే 12 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం గజ్జెనపూడి గ్రామంలో "కిశోరి వికాసం సమ్మర్ సెషన్--4" కార్యక్రమం "నా అవసరాలు మరియు మన సవాళ్లు" అనే థీమ్‌తో సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా బాలల రక్షణ, కిశోర బాలికల హక్కులు, అలాగే రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. బాలికలు స్వేచ్ఛగా మాట్లాడేందుకు "ఇక్కడ చెప్పేది గోప్యం" అనే నిబంధనతో సురక్షిత వాతావరణాన్ని ఏర్పాటు చేశారు."నా రోజు" యాక్టివిటీలో బాలికలు తమ దైనందిన జీవనశైలిని చిత్రాలు మరియు రచనల రూపంలో వ్యక్తపరిచారు.అనంతరం "నాకు అవసరం -- నాకు ఇబ్బంది" కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, భద్రత, కుటుంబ సంబంధిత సమస్యలను గుర్తించి వర్గీకరించారు.ఈ సందర్భంగా సిడిపివో పద్మావతి మాట్లాడుతూ, ప్రతి బాలిక తన సమస్యలను ధైర్యంగా వ్యక్తపరచాలని, దాచిపెట్టకుండా చెప్పడం ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుందని సూచించారు.సెషన్ చివరలో ప్రధాన సమస్యలపై సమీక్ష నిర్వహించి తదుపరి చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దాకారపు కృష్ణ,వైద్య ఆరోగ్య సిబ్బంది నర్సియమ్మ,రుతు, క్రాంతి,కిరణ్ బేబి,అప్పలనర్స,నాగసత్య,హేమలత, పార్వతి లోవలక్ష్మి,శివ సంధ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత దానికి కొత్త హంగులు

-చేసిన దానికి దుబారా ఖర్చులు..

-ప్రజల సొమ్మును వాడేసుకుంటున్నారు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పురపాలక సంఘం పాలకవర్గం సమావేశం హాల్ కు పాత సీలింగ్ కు మరమ్మత్తుల కోసం నాలుగు లక్షలు ఖర్చు చేసి ప్రజల సొమ్మును ఇష్ట రాజ్యాంగ వాడేసుకుంటున్నారు. గత నెలలో సాధారణ సమావేశం నిర్వహించకున్న పాలకవర్గం కౌన్సిలర్లతో బలవంతంగా సంతకాలు పెట్టించుకుని నాలుగు లక్షల బిల్లును ఆమోదించుకున్నారు. చేసిన వాటికి మళ్లీ మళ్లీ పనులు చేస్తూ ప్రజల సొమ్మును వృధాగా ఖర్చు పెడుతున్నారు. సీలింగ్ మరమ్మత్తులకు 4 లక్షలు ఖర్చు అవుతాయా అని పాలకవర్గం సభ్యులే ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కొత్త భవనం నిర్మాణానికి ఎవరు ప్రయత్నించరు కానీ ఆస్తి పన్నుల రూపంలో వచ్చిన డబ్బులను మరమ్మత్తులకు వాడుకోవడం ఇంతవరకు సమంజసం, శానిటేషన్ ఔట్సోర్సింగ్ కార్మికులకు నేటి వరకు జీతభత్యాలు చెల్లించలేదు. జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, నెల గడిచి 12 రోజులవుతున్న ఇంతవరకు జీతాలు ఇవ్వలేదని, వెంటనే జీతాలు చెల్లించాలని శానిటేషన్ కార్మికులు మంగళవారం వైస్ చైర్మన్ కాట్పల్లి వెంకటరెడ్డి, చైర్పర్సన్ భర్త రఘును వేడుకున్నారు. జీతాలు ఇవ్వకున్నా కొత్త హంగుల కోసం నాలుగు లక్షలు వృధా చేశారని వాపోతున్నారు.

### పిఎఫ్ కట్టడం లేదు-ఏరియర్స్ ఇవ్వడం లేదు

పురపాలక సంఘంలో శానిటేషన్ విభాగంలో పనిచేసే అవుట్సోర్సింగ్ కార్మికుల జీతం లో నుండి పీఎఫ్ డబ్బులు కట్ చేసి ప్రతి నెల జీతాలు ఇస్తున్నారు. కానీ పీఎఫ్ డబ్బులు మాత్రం కట్టడం లేదని, కట్ చేసిన డబ్బులు ఏమవుతున్నాయని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఏరియర్స్ రావాల్సి ఉన్న ఎన్నిసార్లు అడిగినా చెల్లించకపోవడంతో ధర్నా చేసి నిరసన తెలిపిన ఇంతవరకు పిఎఫ్ డబ్బులు కట్టకపోగా, ఆర్మూర్ పులపాలక సంఘం ఏరియర్స్ డబ్బులు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉందని కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పిఎఫ్ డబ్బులు కట్టి, ఏరియర్స్ ఇవ్వాలని, ప్రతినెల 1న జీతాలు చెల్లించాలని పురపాలక కమిషనర్, చైర్పర్సన్, వైస్ చైర్మన్, పాలకవర్గం సభ్యులను కోరుతున్నారు.

# గంజాయి నిర్మూలనపై బెల్లంపల్లి ప్రత్యేక ద్రుష్టి సాలించిన పోలీస్

నార్కోటిక్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన నలుగురిపై

కేసులు నమోదు..డి-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

**బెల్లంపల్లి మే 12(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా, నిల్వ,సరఫరా నిర్మూలనతో పాటు నేరాల నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా గతంలో గంజాయి రవాణా కేసుల్లో నిందితులుగా ఉన్న ఆరుగురు వ్యక్తులను బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అనంతరం నార్కోటిక్ పరీక్షల నిమిత్తం వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,వారికి మూత్ర పరీక్షల ద్వారా పరీక్షలు నిర్వహించారు.అందులో నలుగురు వ్యక్తులకు పాజిటివ్‌గా తేలినట్లు గుర్తించారు.

**వారి వివరాలు :**

1.ఎస్కే జమీర్,(26)సంవత్సరాలు, నివాసం బెల్లంపల్లి బస్తీ,బెల్లంపల్లి

2.ఆర్.ఎమ్‌డీ తాజ్ బాబా,(20)నివాసం వెజిటేబుల్ మార్కెట్ ప్రాంతం, బెల్లంపల్లి.

3.ఎస్కే కలీం (30)సంవత్సరాలు,నివాసం వెజిటేబుల్ మార్కెట్ ప్రాంతం,బెల్లంపల్లి.

4.తోట మనీదీప్,(21)నివాసం 65 డిప్ బెల్లంపల్లి.

దీంతో వెంటనే వారిని తిరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించి చట్టపరమైన కేసులు నమోదు చేశారు.అనంతరం నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా,కోర్టు ఆదేశాల మేరకు వారిని 15 రోజుల పాటు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ...మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని అయన పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచేందుకు ప్రత్యేక కౌన్సిలింగ్, వైద్య పరీక్షలు,అవసరమైన చికిత్స అందిస్తున్నామని తెలియజేసారు. గంజాయి అలాగే ఇతర మత్తు పదార్థాల రవాణా,నిల్వ,వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని అయన హెచ్చరించారు.




# చరిత్ర సృష్టించిన కీర్తన



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు నంద్యాల మే 12 (అఖండ భూమి న్యూస్):** శివకాశి అనగానే మనకు దీపావళి టపాసులు గుర్తుకొస్తాయి! బాణాసంచా పేలి మంటలు వ్యాపించిన మరణాలు కళ్ళ ముందు కదలాడుతాయి! ఇప్పుడు శివకాశి అంటే “తెలుగు తూటా” కీర్తన సంపత్ గుర్తుకొస్తోంది. చక్కగా తెలుగు మాట్లాడే ఆమె టీవీకే పార్టీ నుంచి పోటీ చేసి శివకాశి తొలి మహిళా ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించారు. అంతేకాదు విజయ్ క్యాబినెట్లో బెర్త్ దొరకబుచ్చుకుని తమనాడు చరిత్రలోనే అతి పిన్న వయస్కురాలైన మహిళా మంత్రిగా రికార్డు నమోదు చేసిన 29 ఏండ్ల ఆ యువతి పరిచయం నేటి మానవిలో. తెలుగు మూలాలు వున్న కీర్తన గతంలో తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా విభాగంలో కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉండి ఆమె తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ లో గెలుపుకు తన వంతు కృషి చేశారు. నారా లోకేష్ కు పొలిటికల్ స్ట్రాటజిస్ట్ గా వ్యవహరించారు. కొంతకాలం పశ్చిమ బెంగాల్ గత ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సోషల్ మీడియా సలహాదారులుగా కూడా వ్యహరించారు. అయితే ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేసిన కీర్తనలో తీవ్ర అసంతృప్తి పెరిగిపోయింది. పుట్టి పెరిగిన జిల్లా, ఊరికి ఏమీ చేయలేకపోతున్నాను అన్న బాధ పట్టి పీడించేది. అందుకనే ఉద్యోగాన్ని వదులుకుని శివకాశికి చేరుకున్నది. అక్కడ ఒక ఆఫీసు పెట్టి స్థానిక సమస్యలు, వాటి పరిష్కారంపై పనిచేయటం మొదలుపెట్టారు. ఎలాగూ డిజిటల్ మీడియాలో బాగా పట్టుంది కాబట్టి శివకాశిలోని సమస్యలను హైలైట్ చేస్తు జనాలందరి దృష్టిలో సమస్యలు పడేట్లు చేయగలిగారు. విద్య, వైద్యం, మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ కాల్వలపైన ప్రతిరోజు డిజిటల్ మీడియా వేదికగా పోరాటం చేశారు. ఆమెపోరాటానికి స్థానికుల మద్దతు విపరీతంగా పెరిగిపోయింది.

### మడమ తిప్పలేదు

కీర్తన చేస్తున్న కార్యక్రమాలు చూసి విజయ్ పిలిచి మరీ ఆమెకు టికెట్ ఇచ్చారు. అలా టీవీకే పార్టీలో చేరి పార్టీ గెలుపు కోసం శ్రమించారు. ఆ శ్రమకు గుర్తింపే తొలి విడతలోనే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తమిళనాడులో హిందీ దాదాపు నిషేధం. అక్కడ హిందీ మాట్లాడితే ఆటో వాళ్ళు కూడా ఇష్టపడరు. అలాంటిది తమిళనాడులో కీర్తన అవలీలగా హిందీ భాష మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోయారు. శివకాశీలో అయితే ప్రత్యర్థి పార్టీలు దీన్నే ఆమెను విమర్శించేందుకు ఉపయోగించుకున్నారు. అయినా మడమ తిప్పలేదు కీర్తన. హిందీలో మాట్లాడి తమ సమస్యను ఢిల్లీ వరకు వినిపించాలనేది విజయ్ ఆలోచన. పైగా కీర్తన పొలిటికల్ స్ట్రాటజీలు విజయ్ కి బాగా నచ్చాయి. పది సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన సెంగోట్టాయన్ ఒక వైపు, తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తూ అద్భుత ఆలోచనలతో జెన్ జెడ్‌ను ఆకట్టుకునే కీర్తనను ఇంకో వైపు పెట్టుకుని, విజయ్ పార్టీని బ్యాలెన్స్ చేసిన తీరు విజయానికి చాలా దగ్గర చేసింది.

### విరుదై మగళ్ కీర్తన

కీర్తన పై నమ్మకం, కీర్తన గెలిచి వస్తుందనే ఆత్మ విశ్వాసం. అందుకే విజయ్ ఈ ఎన్నికల్లో శివకాశి ప్రచారానికి కూడా వెళ్ళలేదు. దటీజ్ కీర్తన క్యాలీబర్. విరుదై మగళ్ కీర్తన... ఇదే ఆమె నినాదం. తెలుగులో చెప్పాలంటే మీ విరుదు నగర్ బిడ్డ కీర్తన. ఈ ఒక్క మాటతో 70 ఏండ్ల చరిత్రను శివకాశీలో తిరగ రాసి విజయ దుందుభి మోగించింది. డీఎంకే అభ్యర్థి అశోకన్ ను 11,670 పైచిలుకు ఓట్లతో ఓడించింది. అన్నా డీఎంకే అభ్యర్థి, మాజీ మంత్రి రాజేంద్రన్ బాలాజీకి చుక్కలు చూపించి మూడవ స్థానానికి నెట్టి వేసింది.

### గత అనుభవాలతో...

కీర్తనకు తమిళ్, కన్నడ, హిందీ, ఇంగ్లీష్, తెలుగు అన్ని భాషల్లోను మంచి పట్టు వుంది. రాజకీయాలతో తనకున్న పరిచయాలు, గత అనుభతో లతో జననాడితో పాటు బ్యూరోక్రసి మనస్తత్వాలు తెలిసి వచ్చాయని, ఆ అనుభవం శివకాశిలో గెలుపుకు ప్రధాన కారణం అని కీర్తన తెలిపారు. శివకాశిలో మౌలిక సౌకర్యాలు మెరుగు పరచడం, క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చడమే ప్రధాన లక్ష్యాలుగా పని చేస్తానని తాను ఇచ్చిన హామీని ప్రజలు నమ్మారని, మహిళగా తొలి అవకాశం ఇవ్వండి అని కోరడం కూడా తనకు ప్లస్ పాయింట్ అయ్యిందని ఆమె అన్నారు. అలాగే శివకాశీలో తెలుగు మాట్లాడేవాళ్లు ఎక్కువగా ఉండడంతో తెలుగులో ఆమె చేసిన ప్రచారం కూడా అందరినీ ఆకట్టుకుంది. ఇప్పటి వరకు ఆ నియోజవర్గం నుండి పోటీ చేసిన మొదటి మహిళ కూడా కీర్తననే కావడం విశేషం.


### కొత్త వ్యూహాలతో

విరుద్ నగర్ లో 1996లో పుట్టి అక్కడే ప్రభుత్వ పాఠశాలలో తమిళ మాధ్యమంలో చదువుకుని, మధురై కామరాజ్ యూనివర్సిటీ కి చెందిన కళాశాల నుంచి మ్యాథ్స్ లో డిగ్రీ పూర్తి చేశారు కీర్తన. అనంతరం పుదుచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ నుంచి 2019లో స్టాటిస్టిక్స్ లో పీజీ పూర్తి చేశారు. అదే తన జీవితంలో టర్నింగ్ పాయింట్ అంటారు ఆమె. గతంలో పని చేసిన రాజకీయ అనుభవాలే ఆమెను విజయ్ పార్టీలో కీలకంగా మార్చాయి. భవిష్యత్ లో ఇంకా మరింతగా బలమైన రాజకీయ శక్తిగా గుర్తింపు దక్కే అవకాశాలు ఆమెలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## వెన్ను, నడుము నొప్పితో ఇబ్బంది పడుతున్నారా..

# రిలీఫ్ కోసం ఈ యోగాసనాలు ట్రై చేయండి

చాలా సార్లు బరువైన వస్తువులను ఎత్తడం లేదా కూర్చునే విధానంలో మార్పు వలన వెన్నునొప్పి సమస్య వస్తుంది. వాస్తవంగా చెప్పాలంటే ఈ రోజుల్లో ఈ సమస్య చాలా సర్వ సాధారణం అయిపోయింది. దీని కారణంగా ప్రజలు తమ రోజువారీ పనులు చేసుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక వెన్నునొప్పి సమస్య నుంచి ఉపశమనం కోసం మీరు ఏ యోగాసనాలను ప్రయత్నించవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. రోజంతా ఆఫీసులో డెస్క్ దగ్గర కూర్చుని పని చేసే వ్యక్తులు తరచుగా వెన్నునొప్పితో బాధపడుతుంటారు. ఎందుకంటే రోజంతా కూర్చొని పని చేయడం వల్ల శరీరం కదలదు.. పైగా కూర్చునే భంగిమలో తేడా ఉండడం వలన వెన్నునొప్పి మొదలవుతుంది. కొన్నిసార్లు దీనికి కారణం బరువైన వస్తువులను ఎత్తడం కూడా కావచ్చు. అటువంటి పరిస్థితిలో యోగా సహాయం తీసుకోవడం వలన మంచి రిలీఫ్ లభిస్తుంది. కొన్ని యోగాసనాలు మీ కండరాలను సడలించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా వెన్నెముక కూడా బలపడుతుంది. ఇది వెన్నునొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది. యోగా రక్త ప్రసరణను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. వెన్నునొప్పి నుంచి ఉపశమనం కలిగించే కొన్ని యోగాసనాల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. భుజంగాసనం



భుజంగాసనం చేయడానికి.. మీ పొట్టపై పడుకుని, మీ చేతులను మీ భుజాల దగ్గర ఉంచి, మీ శరీరాన్ని పైకి ఎత్తండి. ఈ యోగాసనాన్ని చేయడం వల్ల కండరాలు బలపడతాయి. వెన్నునొప్పి కూడా ఉపశమనం పొందుతుంది. ఈ ఆసనం ప్రతిరోజూ చేయడం వల్ల మీ శరీరం ఫిట్‌గా ఉంటుంది. శలభాసన ఈ ఆసనం వేయడానికి మీ పొట్టపై పడుకుని, మీ కాళ్ళు, ఛాతీ రెండింటినీ పైకి లేపండి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ శరీరంలో ఫ్లెక్సిబిలిటీ వస్తుంది. వెన్నునొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆసనం నడుము, వీపు, తొడల కండరాలను బలపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరంలో వశ్యతను పెంచడంలో సహాయపడుతుంది. బాలసనం బాలసనాన్ని చైల్డ్ పోజ్ అని కూడా అంటారు. దీని కోసం ముందుగా నేలపై మోకాళ్లపై కూర్చుని.. ఆపై మీ మోకాళ్లను కొద్దిగా బయటికి విస్తరించండి. మీ శరీరాన్ని ముందుకు వంచి మీ నుదిటిని నేలపై ఉంచండి. మీ చేతులను మీ తొడల దగ్గర ఉంచి ముందుకు చాపండి. ఈ యోగాసనాన్ని చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, వెన్నునొప్పి తగ్గుతుంది. తాడాసనం ఎత్తు పెరగని పిల్లలకు తాడాసనం చాలా మంచిదే అయినప్పటికీ.. మీ నడుములో నొప్పి ఎక్కువగా ఉంటే మీరు కూడా ఈ ఆసనం వేయవచ్చు. దీని కోసం నిటారుగా నిలబడి మీ రెండు చేతులను పైకి లేపండి. తుడుస్తున్నట్లు కల వస్తుందా.. దీని అర్థం ఏమిటో తెలిస్తే ఎగిరిగంతే ఆరోగ్యానికి మేలని తులసి ఆకులు నమిలేస్తున్నారా ఎంత ప్రమాదమో తెలుసా పంచ ముఖి ఆంజనేయస్వామిని ఇలా పూజించండి.. అపజయం మీ దరి చేరదు సృష్టిలో విచిత్రమైన సంఘటన పుట్టిన వెంటనే తల్లిని తినే జీవిఏమిటంటేశవాసన వెన్నునొప్పి నుంచి ఉపశమనం పొందడానికి ఇది సులభమైన మార్గం. దీని కోసం మీరు మీ వీపుపై నేరుగా పడుకుని.. మీ శరీరాన్ని పూర్తిగా వదులుగా ఉంచాలి. ఈ ఆసనం శరీరానికి, మనసుకు విశ్రాంతినిస్తుంది. ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది

# ఆదిమ జాతుల అస్తిత్వ పెనుకేక




కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల అధిపత్య... కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల అధిపత్య ధోరణులను తమ రచనలతో, మేధా సంపత్తితో తుత్తునియలు చేసిన వారిలో ఎడ్వర్డ్ సయిద్, గూగీ వా థియాంగో ముందు వరసలో ఉంటారు. సయిద్ 1935లో పాలస్తీనాలో, గూగీ 1938లో కెన్యాలో పుట్టారు. విషాదం ఏమిటంటే, ఇద్దరూ పుట్టిన నేల మీద రక్షణ లేక, దశాబ్దాలపాటు ప్రవాసులు గానే బతికారు. ‘ఓరియంటలిజం’ రచనతో ఎడ్వర్డ్ సయిద్‌బీ ‘డీకాలనైజింగ్ ద మైండ్’, ‘మూవింగ్ ద సెంటర్’ రచనలతో గూగీ తమవైన మేధా తాత్త్విక మార్గాల్ని రహదారులుగా వేసారు. ఈ ఇద్దరి ప్రస్తావనా లేకుండా ఆధునిక సామాజిక శాస్త్రాలు అసంపూర్ణం. మూల వాసుల మౌఖిక గాథలను పారవశ్యంతో ప్రపంచ యవనిక మీద నిలబెట్టిన సాహసి గూగీ. తండ్రి థియాంగో ‘గికుయు’ తెగకు చెందిన ఒక విస్తాపితుడు, ఇద్దరు అన్నలు 1950ల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మౌ మౌ సాయుధ పోరాటంలో అమరులు. గూగీ బాల్యం ఈ సాయుధ పోరాటం నేపథ్యంగా గడిస్తే, యవ్వనం స్వీయపాలన వచ్చాక కొనసాగిన నియంతల పాలన నేపథ్యంగా గడిచింది. ఆంగ్ల సాహిత్యం చదువుకుని నైరోబి విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా వృత్తి జీవితం మొదలుపెట్టాడు. అధ్యాపకుడిగా ఉన్న కాలంలోనే ఆయనపై రాజ్యం కన్నెర్ర చేసింది. దీనికి కారణం వలస పాలన అనంతరం కెన్యా పాలకుల దాష్టీకాలపై ఆయన చేసిన రచనలు. మొదట ‘జేమ్స్ గూగీ’ పేరుతో ఇంగ్లీషులో రచనలు చేసిన గూగీ తదనంతరం కాలంలో వలసవాద చిహ్నమైన ‘జేమ్స్’ను తన పేరు నుండి తొలగించుకున్నాడు. ఇంగ్లీషును వదిలి మాతృభాషలైన ‘గికుయు’, ‘స్వాహిలి’ భాషలలో రాయటం మొదలుపెట్టాడు. ఈ నిర్ణయం తోనే ఆయన సాహిత్య రాజకీయ కార్యాచరణ మొదలైంది. ఆ క్రమంలో స్థానిక భాషలకు మౌఖిక సాహిత్యం ఎంత ముఖ్యమో బలంగా వాదించాడు. ఒక దశలో ఇంగ్లీష్ డిపార్టుమెంటులను రద్దు చేయాలి అనేదాకా పోయాడు. పంతొమ్మిది వందల యాభైలలో సాయుధ రాజకీయాల తర్వాత, కెన్యా వలస పాలన నుంచి విముక్తం అయ్యాక, డెబ్బయ్యవ దశకంలో తన సహచర నాయకులు పాలకులుగా మారడం మూలంగా, గూగీ బలవంతపు ప్రవాసిగా మారాల్సి వచ్చింది. మాతృదేశాన్ని వదిలిన తర్వాత దశాబ్దాలపాటు ప్రవాసి గానే బతికాడు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో తులనాత్మక సాహిత్యం %-% అనువాద విభాగానికి అధిపతిగా పనిచేశాడు. పూర్వీకులు వారసత్వంగా కాపాడుకున్న అపారమైన జానపథ కథలు, ఇతిహాసాలతోపాటు, కెన్యా సాయుధ పోరాటం భూమికగా పనిచేసిన గెరిల్లా వీరుల సాహస గాథలే గూగీ రచనల సారం. కెన్యా దేశంపై వలస పాలన తెచ్చిమోపిన ఆంగ్ల విద్య ఎలా స్థానిక భాషలను, సంస్కృతులను ధ్వంసం చేసిందో ఆయన ప్రతి రచన లోనూ చూడగలం. వలసవాద అణచివేతను ఆయనతోపాటు ఆయన సృష్టించిన పాత్రలూ ఎదుర్కోవటం ఒక విశేషం. ‘మాటిగిరి’ అనే నవలలో మాటిగిరి పాత్ర మీద పోలీసులు లుక్ అవుట్ నోటీసు కూడా ఇచ్చారు! ఆయన రచనల్లోని పాత్రలు కూడా పాలకులను వణికించాయంటే వాటి బలాన్ని, ప్రాసంగికతను అర్థం చేసుకోవచ్చు. ‘వీప్ నాట్, చైల్డ్’, ‘ద రివర్ బిట్వీన్’, ‘అ గ్రైన్ ఆఫ్ వీట్’, ‘పెటల్స్ ఆఫ్ ద బ్లడ్’, ‘డెవిల్ ఆన్ ద క్రాస్’, ‘మాటిగిరి’, ‘విజార్డ్ ఆఫ్ క్రౌ’ వంటి నవలలతో బాటు కథలు, నాటకాలు, ‘డి కాలనైజింగ్ ద మైండ్’, ‘పెన్ పాయింట్స్ అండ్ గన్ పాయింట్స్’, ‘బారెల్ ఆఫ్ పెన్’, ‘మూవింగ్ ద సెంటర్’ వంటి నాన్ ఫిక్షన్, జైలు డైరీ, యుద్ధకాలం నాటి జ్ఞాపకాలు... మొదలైనవి గూగీ ప్రసిద్ధ రచనలు. “చరిత్రలో భాష సంస్కృతులనేవి ప్రజల సామూహిక జ్ఞాపకాల నిధి” అంటాడు గూగీ. పూర్వీకులు వారసత్వ సంపదగా కాపాడుకుంటూ వచ్చిన ఆ నిధిని పాశ్చాత్య వలసవాదం, భాషా సామ్రాజ్యవాదం కబళిస్తున్నాయి అంటూ, ఆంగ్ల భాషా సాహిత్యాల స్థానే అంతరించిపోతున్న స్థానిక మూలవాసుల భాషలను అధ్యయనం చేయాలి అని బలంగా వాదించాడు. వలస వాదం తెచ్చిన క్రైస్తవ మతం, పాశ్చాత్య విద్య స్థానిక తెగల మధ్య ఎలాంటి అంతర్గత విభేదాలను, సాంస్కృతిక వైరుధ్యాలను పెంచి పోషిస్తున్నాయో, ఆ రెండు సమాజాల మధ్య పారుతున్న నది సజీవమైన జీవన విధానాన్ని ఎలా కాపాడుకుంటూ వస్తున్నదో ‘ద రివర్ బిట్వీన్’ నవలలో చూడగలం. ఇది కెన్యా దేశ కథ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న జాతులు, వారి బాషా సంస్కృతుల వలపోత. ఈ ప్రపంచంలో నల్లవాడిని తెల్లవాడు, స్త్రీని పురుషుడు, కూలీని రైతు క్రమానుగతంగా దోపిడీ చేస్తున్నారుబీ వీరందరిలోనూ నల్ల జాతి స్త్రీ, వ్యవసాయ కూలీ అత్యంత వ్యవస్థీకృత హింసకు బలవుతున్నారు అంటాడు ‘విజార్డ్ ఆఫ్ క్రౌ’ నవలలో. ఇరవై తొమ్మిదేళ్ళ కిందట హైదరాబాద్‌లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ జాతుల సమస్య మీద నిర్వహించిన సదస్సులో పాల్గొనటానికి గూగీ ఈ దేశం వచ్చాడు. హుస్నాబాద్‌లో అమరుల స్మృతిలో నిర్మించుకున్న ఆసియాలోనే అతిపెద్దదైన స్థూపాన్ని పారవశ్యంతో చూసాడు. “మీకు కనీసం అమరుల జ్ఞాపకాలను నిలబెట్టుకునే స్వేచ్ఛ అయినా ఉంది,” అని సంతోష పడ్డాడు. ఆనాటికే తాను కెన్యా విడిచి అమెరికాలో ప్రవాసిగా బ్రతుకుతున్న వైనాన్నీ, పుట్టిన నేల మీద ‘మౌ మౌ’ సాయుధ పోరాట కాలంలో ప్రాణాలను కోల్పోయిన సహచరులనూ యాది చేసుకున్నాడు. మళ్ళీ ఏడేళ్ళ క్రితం 2018లో హైదరాబాద్ వచ్చాడు. అప్పుడు తన బాల్య యాది చద్దిమూటను వెంట పెట్టుకుని వచ్చాడు. గూగీ కథ వింటుంటే బస్తర్ అడవుల్లోని ఆదివాసీ గూడేల్లో, తెలంగాణ మారుమూల పల్లెల్లో నీకూ నాకూ ఎదురైన ఆకలి, అవమానం, పీడన అంతా అద్దం ముందు నిలబడినట్టు ఉంటుంది.భాషా సామ్రాజ్య వాద పెత్తనం, యూరో సెంట్రిక్ ఆలోచనల శవ పేటికకు కొట్టిన మేకులు గూగీ రచనలు. స్వాభిమాన, ప్రతిఘటన పోరాటాలు ఉన్న ప్రతిచోటా ఆయన రచనలు అనువాదం అయ్యాయి. లక్షలాది అభిమానులకు, వేలాదిమంది పరిశోధకులకు కరదీపికగా మారాయి. ఆయన పరంపరకు వేలాదిమంది వారసుల పుట్టుకొచ్చారు. ఆయన స్ఫూర్తితో ఛిద్రమైన తమ మూలాలను, కోల్పోయిన పూర్వీకుల జాడలను అక్షరీకరిస్తున్నారు. అంతేకాదు, ఆయన నలుగురు పిల్లలు కూడా రచనలను ప్రచురించారు. ఆయన కొడుకు ముకోమా వా థియాంగో పేరు మోసిన అకడమిక్. ఆఫ్రికన్ నవలా వికాసం, అస్తిత్వ రాజకీయాల మీద సాధికారత కలిగిన బుద్ధిజీవి. “నిన్ను నీవు సజీవంగా ఉంచుకోవటానికి ప్రతిఘటన ఉత్తమమైన మార్గం. అన్యాయాన్ని తిరస్కరించటమనే చిన్నపాటి రూపంలోనైనా సరే ప్రతిఘటించాలి. నీ మార్గం సరైనదని నువ్వు నమ్మితే, నీ నమ్మకాలపై నువ్వు స్థిరంగా నిలబడితే, అవే నీ ఉనికిని కాపాడతాయి,” అని గూగీ బలంగా నమ్మాడు. ప్రపంచవ్యాప్తంగా పోరాడే జనుల పక్షాన తన రచనలను ఒక మద్దతు వాక్యంగా నిలబెట్టాడు. బాధిత స్వరంలో ఆయన రాజేసిన కొలిమి కెన్యన్ వాడల నుంచి బస్తర్ అడవుల దాకా సజీవం గానే ఉంది.

# భారత్‌కు మరో రెండు స్క్వాడ్రన్ల ఎస్-400



రష్యా ఉపరాయబారి రోమన్ బాబుష్కిన్ ప్రకారం 2025-26 నాటికి మిగిలిన రెండు ఎస్-400 స్క్వాడ్రన్లు భారత్‌కు అందజేయబడతాయి. ఇటీవల జరిగిన భారత్-పాక్ ఘర్షణలలో ఎస్-400 వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని ఆయన తెలిపారు. డ్రోన్లపై నియంత్రణ కోసం యాంటీ-డ్రోన్ సాంకేతికతను భారతదేశంతో రష్యా భాగస్వామ్యం విస్తరించే భాగంగా చర్చలు జరుగుతున్నాయి.

### వచ్చే ఏడాది నాటికి అందజేస్తాం

### రష్యా ఉప రాయబారి బాబుష్కిన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 2: ముందు అనుకున్న ప్రకారమే 2025-26 నాటికి మిగిలిన రెండు స్క్వాడ్రన్ల ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను భారత్‌కు అందజేస్తామని.. భారత్‌లో రష్యా ఉప రాయబారి రోమన్ బాబుష్కిన్ స్పష్టం చేశారు. ఇటీవలి భారత్-పాకిస్థాన్ ఘర్షణల సందర్భంగా ఎస్-400 సమర్థవంతంగా పని చేసినట్లు తమకు తెలిసిందన్నారు. 543 కోట్ల డాలర్ల విలువైన ఐదు ఎస్-400 స్క్వాడ్రన్ల కొనుగోలుకు భారత్ 2018లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే మూడు స్క్వాడ్రన్లు భారత్‌కు చేరాయి. భారత్‌తో రక్షణ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు వీలుగా.. గగనతల రక్షణ వ్యవస్థలకు సంబంధించిన చర్చలను ముందుకు తీసుకెళ్లటానికి సిద్ధంగా ఉన్నామని బాబుష్కిన్ వెల్లడించారు. భారత్-పాక్ ఘర్షణలో డ్రోన్లను భారీఎత్తున వినియోగించటాన్ని గుర్తు చేస్తూ.. డ్రోన్ల సమస్యను తాము చాలాకాలంగా ఎదుర్కొంటున్నామన్నారు. డ్రోన్లను నిలువరించే సాంకేతికతను తాము ఎప్పటికప్పుడు ఆధునీకరిస్తున్నామని, భారత్-రష్యా రక్షణ భాగస్వామ్యం చర్చల్లో యాంటీ డ్రోన్ వ్యవస్థలు కూడా కీలకాంశమని గుర్తు చేశారు.

## ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం.. జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..!



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కొత్త ఉద్యోగ ఆఫర్లను స్వీకరించడం అనేది ఇంజినీరింగ్ విద్యార్థులకు కలగా ఉంటుంది. ఆఫర్ రాగానే తమ లైఫ్ సెట్ అయిపోయినట్లే అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీతో పాటు ఫ్రెండ్స్‌కు ఈ విషయాన్ని చెప్పి ఆనందపడుతూ ఉంటారు. అయితే జాయినింగ్ రోజునే సారీ మీ ఆఫర్ రిజెక్ట్ చేశామని మెసేజ్ వస్తే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇప్పటికే విషయాన్ని అందరికీ చెప్పిన తాను నలుగురిలో తల ఎలా ఎత్తుకోవాలో? అనే అవమాన భారంతో చాలా మంది కుమిలి పోతున్నారు. ఈ విషయాన్ని పక్కనపెడితే ఇప్పటికే ఉద్యోగం చేస్తున్న వారు మంచి భవిష్యత్ కోసం వన్ మంత్ నోటీస్ ఇచ్చి కొత్త ఉద్యోగంలో చేరుదామనుకుంటే ఈ రివోక్ లెటర్ మానసికంగా కుంగదిస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థి ప్రసాద్ చౌరే అనే విద్యార్థికి ఇలాంటి కష్టమే వచ్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సమయంలో చౌరేకు బిజినెస్ అనలిస్ట్‌గా ఆఫర్ వచ్చింది. అతని ఆన్‌బోర్డింగ్ పత్రాలను సేకరించిన కంపెనీ నుంచి అధికారిక ఆఫర్ లెటర్‌ను పొందడమే కాకుండా డ్యూయల్ ఎంప్లాయిమెంట్‌ను నిషేధిస్తూ ఒక ప్రకటనపై సంతకం చేశాడు. జూన్ 2న చేరడానికి కొన్ని రోజుల ముందు చౌరే తన ఆన్‌బోర్డింగ్ వాయిదా గురించి సందేశం అందుకున్నాడు. చేంజ్ ఇన్ రిక్వైర్‌మెంట్స్ ఫర్ ఫ్యూచర్ బిజినెస్ అని మెన్షన్ చేస్తూ అతడికి మెయిల్ వచ్చింది. దీంతో కంగుతినడం అతని వంతు అయ్యింది. కలల ఉద్యోగం గురించి అందరికీ చెప్పానని చివరకు ఇలా అయ్యిందని వాపోయాడు. తోటి లింక్డ్ఇన్ వినియోగదారులు కామెంట్స్‌లో విభాగానికి వెళ్లి చౌరేకు మద్దతు తెలిపారు. మరికొందరు చివరి క్షణంలో ఇలాంటి రద్దులు ఎలా సాధారణ పద్ధతిగా మారాయో? అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కంపెనీ ఆఫర్లను రద్దు చేయడం అనేది ఒక సాధారణ ధోరణిగా మారుతోంది. అయితే చేసేదేమి లేదని భవిష్యత్‌పై ఆశావాద దృక్పథాన్ని కొనసాగిస్తూ, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సూచనలను అందించమని అభ్యర్థిస్తూ ప్రసాద్ చౌరా తన పోస్ట్‌ను ముగించారు.ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..! ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

## వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు



గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి.. విపరీతంగా పెరుగుతున్న వంట నూనె ధరలు సామాన్యుల వంటగది బడ్జెట్‌ను పెంచేస్తున్నాయి. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. వంటగదిలో ఉపయోగించే నూనె మరింత ఖరీదైనదిగా మారింది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించే వార్తను అందించింది. ముడి వంట నూనెలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం ని ప్రభుత్వం 20% నుండి 10%కి తగ్గించింది. ఈ తగ్గింపు ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌పై వర్తిస్తుంది.

### ముడి చమురుపై సుంకాన్ని ఎందుకు తగ్గించారు?

గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. రెండింటి మిశ్రమ ప్రభావం భారతదేశంలో వంట నూనెల ధరలు మరింత పెరిగాయి. సామాన్యుడి వంటగదిలో గందరగోళం నెలకొంది. ప్రజలు నూనె బాటిల్ కొనడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించే పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ముడి వంట నూనెలపై కస్టమ్స్ సుంకాన్ని 20% నుండి 10% కు తగ్గించాలని నిర్ణయించింది. ఈ తగ్గింపు ముఖ్యంగా ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌లకు వర్తిస్తుంది. ఈ నూనెలను భారతదేశంలో వంట కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. ఈ చర్య చమురు ధరలను తగ్గిస్తుందని, వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన చమురు మధ్య సుంకంలో తేడా 8.75% నుండి 19.25%కి పెరగడం అంటే ఏమిటో అర్థం చేసుకుందాం. సరళంగా చెప్పాలంటే, ముడి నూనె అంటే నేరుగా దిగుమతి చేసుకుని శుద్ధి చేయని ఆయిల్. మరోవైపు శుద్ధి చేసిన నూనె అంటే ఇప్పటికే ప్రాసెస్ చేసినది. అలాగే ప్రత్యక్ష వినియోగానికి సిద్ధంగా ఉండేది. గతంలో ముడి ఆయిల్, శుద్ధి చేసిన ఆయిల్ మధ్య సుంకంలో వ్యత్యాసం 8.75% మాత్రమే. అంటే, శుద్ధి చేసిన నూనెను దిగుమతి చేసుకోవడం అంత ఖరీదైనది కాదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ముడి చమురుపై సుంకాన్ని తగ్గించి ఈ వ్యత్యాసాన్ని 19.25%కి తగ్గించింది. దీని కారణంగా కంపెనీలు ఇప్పుడు ముడి ఆయిల్ దిగుమతి చేసుకుని భారతదేశంలోనే శుద్ధి చేయడానికి ఇష్టపడతాయి. ఇది దేశంలో శుద్ధి పరిశ్రమను పెంచుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే శుద్ధి చేసిన నూనెల దిగుమతి తగ్గుతుంది. అలాగే, ముడి ఆయిల్ ధర తగ్గింపు కారణంగా శు ద్ధి చేసిన నూనె ధర కూడా తగ్గవచ్చు. వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు

## విజయ్ మాల్యాకు వివిధ దేశాలలో ఎలాంటి ఆస్తులు ఉన్నాయి? వాటి విలువ ఎంత?




28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్.. భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ. భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి. ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %ఖూా% జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో 750 మిలియన్ల నుండి జూలై 2022 నాటికి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి. 28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో 2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

**విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:**

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ఫ్లాట్లలో ఆస్తులు. బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్. ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్ అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్ ఫ్రాన్స్‌లోని సెయింట్-మార్గరీట్ ద్వీపంలో లే గ్రాండ్ జార్డిన్ ఎస్టేట్

## వాహనదారులకు షాక్.. కొత్త ట్రాఫిక్ రూల్స్.. ఈ తప్పు చేస్తే రూ.25 వేల జరిమానా..?



ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి.. భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు అతిపెద్ద కారణం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడమే. ప్రజలు అతివేగంతో నడపడం, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ వాడటం, హెల్మెట్ ధరించకపోవడం లేదా మద్యం సేవించి వాహనం నడపడం వంటి తప్పులు చేస్తారు. వీటిపై ప్రభుత్వం భారీ జరిమానాలు విధిస్తుంది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి తప్పు చేయడం వల్ల మీకు భారీగా నష్టం వాటిల్లుతుంది.

**తాగి వాహనం నడపడం ఖరీదైనది:**

కొత్త నిబంధనల ప్రకారం.. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే, మొదటిసారి రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. అదే వ్యక్తి మళ్ళీ అదే తప్పు చేస్తే జరిమానా రూ.15,000 వరకు ఉండవచ్చు. జైలు శిక్ష 2 సంవత్సరాల వరకు పెరగవచ్చు.

**ఇప్పుడు రెడ్ లైట్ దాటితే రూ. 5000 జరిమానా:**

మీరు సిగ్నల్‌ను క్రాస్ చేసినట్లయితే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అందుకు మీరు రూ. 5,000 చలాన్ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ జరిమానా రూ. 500 మాత్రమే.గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తులం ధర ఎంతో తెలుసా..? భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతంటే డెలివరీ బాక్స్‌పై ఈ చిన్న గుర్తు ఏంటో తెలిస్తే షాకవుతారు అతి వేగంగా నడిపితే..

**అదనపు లగేజీని తీసుకెళ్తే భారీ జరిమానాలు:**

నిర్దేశించిన వేగం కంటే వేగంగా వాహనం నడిపితే రూ.5,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో ట్రక్కు లేదా వాణిజ్య వాహనం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ వస్తువులను తీసుకువెళితే రూ.20,000 కంటే ఎక్కువ జరిమానా విధించబడుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే.. ఇప్పుడు మీరు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడితే మీరు రూ. 5,000 జరిమానా చెల్లించాలి. అయితే మీకు డిజిలాకర్ లేదా ఎంపరివాహన్ యాప్‌లో చెల్లుబాటు అయ్యే డీఎల్ ఉన్న సరిపోతుంది. పొల్యూషన్ సర్టిఫికేట్ లేకుంటే జరిమానా: వాహనం నుంచి వచ్చే పొగను నియంత్రించడానికి పియుసి సర్టిఫికేట్ తప్పనిసరి. మీ దగ్గర అది లేకపోతే, మీకు రూ. 10,000 జరిమానా, 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. దీనితో పాటు సమాజ సేవను కూడా ఆదేశించవచ్చు.

**సీట్ బెల్ట్ పెట్టుకోనందుకు చలాన్:**

ఇప్పుడు డ్రైవర్ మాత్రమే కాదు, కారులోని ప్రయాణికులందరూ సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి. ముందు కూర్చున్నా, వెనుక కూర్చున్నా, సీట్ బెల్ట్ ధరించకపోతే రూ.1,000 జరిమానా విధించబడుతుంది. బైక్‌పై ముగ్గురు ప్రయాణించినా జరిమానా: ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు కూర్చుని ఉన్నట్లు తేలితే, వెయ్యి రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. హెల్మెట్ లేకుండా బైక్ నడిపినా.. గతంలో హెల్మెట్ ధరించకపోతే రూ.100 జరిమానా ఉండేది. ఇప్పుడు దానిని రూ.1,000కి పెంచారు. అలాగే, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌ను కూడా 3 నెలల పాటు సస్పెండ్ చేయవచ్చు.

**మైనర్ వాహనం నడిపితే కఠిన శిక్ష:**

మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే, అతని తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు రూ.25,000 జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. దీనితో పాటు ఆ వాహనం రిజిస్ట్రేషన్ 1 సంవత్సరం పాటు రద్దు చేస్తారు. ఆ మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు డ్రైవింగ్ లైసెన్స్ లభించదు.మొబైల్ వాడకంపై కఠినతరం:

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం ఇప్పుడు మరింత తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. దీని వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా రెట్లు పెరుగుతాయి. అందుకే దీనికి రూ.5,000 వరకు జరిమానా విధించవచ్చు.

## గుడ్‌న్యూస్.. ఈ మారుతి కారుపై డిస్కౌంట్ ఆఫర్.. జూన్ 30 వరకే అవకాశం!





















మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది.. మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన 6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు.మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ 6 పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు.

ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు. మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది.

## ఓలా ఈవీ బైక్‌పై మతిపోయే ఆఫర్.. అదేంటో తెలుసుకోవాల్సిందే..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ముఖ్యంగా ఈవీ స్కూటర్లను ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్నారు. అయితే క్రమేపి బైక్ లవర్స్ కూడా ఈవీ వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ ఓలా రోడ్ స్టర్ పేరుతో ఈవీ బైక్‌ను లాంచ్ చేసింది. తాజాగా ఆ బైక్‌పై నమ్మశక్యం కానీ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన రోడ్‌స్టర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ రూ.10,000 విలువైన ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రకటించింది . ఈ ఆఫర్‌లో కంపెనీ బ్యాటరీ ప్యాక్ కోసం ఉచిత ఎక్స్‌టెండెడ్ వారెంటీ, ఫ్రీ మూవ్ ఓఎస్ ప్లస్‌తో పాటు అవసరమైన ఫ్రీ మెయిన్‌టెనెన్స్ సేవలను అందిస్తోంది. ఈ ఆఫర్ మొదటి 5,000 మంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుందని షరతు పెట్టింది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ కోసం 'ఎసెన్షియల్ కేర్' ప్యాకేజీలో మోటార్ సైకిల్ భద్రత, గరిష్ట పనితీరును నిర్ధారించడానికి కీలకమైన భాగాలను కవర్ చేసే 18 పాయింట్ల తనిఖీ ఉంటుంది. ఈ సర్వీసింగ్ ద్వారా బ్రేక్లు, టైర్లు, యాక్సిల్ మరిన్ని వంటి కీలక భాగాలను చెక్ చేస్తారు. అదనంగా రియల్ ప్రొడక్ట్స్ వినియోగానికి హామీ ఇస్తుంది. అలాగే సర్టిఫైడ్ నిపుణుల నైపుణ్యం ద్వారా మద్దతు ఇస్తుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ అన్ని వేరియంట్లలో 4.3 అంగుళాల ఎల్‌సీడీ ఇన్స్ట్రుమెంట్ డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది. బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, రివర్స్ మోడ్, క్రూయిజ్ కంట్రోల్ వంటి కీలకమైన ఫీచర్లను ఈ స్క్రీన్ ద్వారా పొందవచ్చు. అందువల్ల రోజువారీ రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. భద్రత, సాంకేతికత పరంగా, ఓలా ప్రతి మోడల్ బ్రేక్-బై-వైర్ టెక్నాలజీ మరియు టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉంటుంది. రోడ్‌స్టర్ ఎక్స్ సమతుల్య ప్రయాణం కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, డ్యూయల్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్‌ను మూడు బ్యాటరీ శక్తితో నడిచే వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఒకే 7 కేడబ్ల్యూ మిడ్-మౌంటెడ్ మోటారుతో మద్దతు ఇస్తుంది. బేస్ వేరియంట్ (2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ) రూ.74,999 ధరతో వస్తుంది. అలాగే ఈ బైక్‌ను ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ ఇస్తుంది. మిడ్-వేరియంట్ 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 84,999గా ఉంటే 196 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ 4.5 కడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రీమియం మోడల్ ధర రూ.94,999గా ఉంది. అలాగే ఈ బైక్ 252 కి.మీ. మైలేజ్ అందిస్తుంది.

## ఔషధానికి ఏఐ దన్ను





లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది.అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పులూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ప్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు. అంతర్జాతీయ స్థాయికి.. హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్‌అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.

